

అనిల్ కుమార్ రెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఆ పార్టీ ఆలేరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి, శీను రెడ్డి, ఎండి బాబా, తదితరులు పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మిస్సింగ్ కేసు నమోదైన సంఘటన మండల పరిధిలోని గౌస్ నగర్ గ్రామంలో బుధవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..బీహార్ రాష్ట్రానికి చెందిన మంజి వినోద్, అతని భార్య మంజి ఉషా దేవితో కలిసి మండలంలోని గౌస్ నగర్ గ్రామంలోని విశాల్ పౌల్ట్రీ ఫామ్ లో పనిచేసేవాడు. ఈ నెల 6 నుంచి తన భర్త కనిపించడంలేదని భార్య ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ ఐ హెచ్ రాఘవేందర్ గౌడ్ తెలిపారు.

- వృథాగా పడిఉన్న ఇండ్లు
- మౌలిక వసతులు కరువు
- పంపిణీకి నోచుకోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

డబుల్.. ట్రబుల్



పేదోడి సొంతింటి కల నెరవేర్చాలని ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకాన్ని తీసుకొచ్చింది. 2014 లో అధికారం చేపట్టిన ప్రభుత్వ ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి కుటుంబానికీ డబుల్ బెడ్‌రూం ఇల్లు కట్టిస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ మాట ఇచ్చారు. అందులో భాగంగా నియోజకవర్గాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించేందుకు నిధులు మంజూరు చేశారు. ఒక్కో నియోజవర్గంలో 1400 నిర్మించాలని దానికి అవసరమైన నిధులు కూడా విడుదల చేశారు. పట్టణ మండల కేంద్రాలతో పాటు ప్రధానమైన గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాలు చేపట్టారు. కొన్నిచోట్ల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తయి ప్రారంభానికి ఎదురుచూస్తుండగా ,మౌలిక వసతుల్లేక మరికొన్ని చోట్ల ఇండ్లు వృథాగా పడి ఉన్నాయి. నిర్మాణాలు పూర్తయి ఏండ్లు గడుస్తున్నా పంపిణీకి నోచుకోకపోవడంతో ఆ ఇండ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. మరి కొన్ని చోట్ల స్థల సేకరణ చేశారే తప్ప ఇండ్ల నిర్మాణాలు చేపట్టలేదు. మరికొన్ని మండలాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఊసే లేదు. నిర్మాణాలు పూర్తయిన చోట ఇండ్ల పంపిణీకి అధికారులు సిద్ధమవుతున్నారు. లబ్దిదారుల ఎంపిక ప్రభుత్వ ఆదేశానుసారం చేపట్టాలని అధికారులు ఎదురుచూస్తున్నారు. ఎన్నికల సమయం నాటికి ఇల్లు నిర్మించిన చోట పేదలకు అందజేస్తారని ప్రచారం ఉన్న ఆయన వెంటనే పేదలకు పంచాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు.



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించారు. ప్రధానంగా పాత మున్సిపాలిటీ ప్రాంతాలలో ఇల్లు నిర్మించి పంపిణీకి సిద్ధంగా ఉంచారు. నల్గొండ, మిర్యాలగూడ, భువనగిరి, సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ ,చౌటుప్పల్, దేవరకొండ, హాలియా ,తుంగతుర్తి మండల కేంద్రాల్లో ఇప్పటికే ఇండ్లు నిర్మిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో మొత్తం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు 8155 నిర్మాణం చేయాలని నిర్ణయించారు. ప్రతి నియోజకవర్గంలోనూ 1400 చొప్పున నిర్మించాలని నిధులు విడుదల చేశారు. ఇప్పటివరకు జిల్లాలో 2682 పూర్తయ్యాయి. నిర్మాణంలో ఉన్నవి 700, ప్రారంభం కానివి సుమారు 4700 ఉన్నాయి. ఇప్పటివరకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా 210 మంది లబ్దిదారులకు ఇండ్లు అందజేశారు. మార్చి 31 వరకు 2400 ఇండ్లను పంపిణీ చేసే అవకాశం ఉంది. నల్లగొండ పట్టణంలో గొల్లగూడలో 560 ఇండ్లు నిర్మిస్తున్నారు. మిర్యాలగూడలోని ఇండస్ట్రియల్ ఏరియాలో 540 నిర్మించారు. జి ప్లస్-2 గా ఇండ్లు నిర్మించారు. అక్కడ రోడ్లు, డ్రెయినేజీ, వీధి దీపాలు, మంచినీటి సౌకర్యాలు లేకపోవడంతో పంపిణీ చేయలేదు. మౌలిక వసతులు కల్పన కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించింది. కనీస సౌకర్యాలు ఏర్పడిన తర్వాత ఇండ్లను పంపిణీ చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. లబ్దిదారుల వివరాలు వివిధ మండల తహసీల్దార్‌ల వద్ద లభిస్తుంది. మండల స్థాయిలో ఎంపిక ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదని జిల్లా అధికారులు పేర్కొంటున్నారు.

సూర్యాపేట జిల్లాలో....

సూర్యాపేట జిల్లాలో నియోజకవర్గాల వారిగా మొత్తం 5,424 ఇండ్లను మంజూరు చేయగా 4,264 ఇండ్ల నిర్మాణానికి అధికారులు గుత్తేదారులను టెండర్లకు ఆహ్వానించారు. మొదటి విడతగా 2015లో 1,698 ఇండ్లు, రెండవ విడత 2016 సంవత్సరంలో 2,566 ఇండ్ల టెండర్లు ఖరారు అయ్యాయి. ఈ ఇండ్ల నిర్మాణాలకు మొదటి విడత రూ. 85.54 కోట్లు, రెండవ విడత 79.94 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తూ వస్తోంది. సూర్యాపేట నియోజకవర్గంలో రెండు విడతల్లో 1,900 ఇండ్ల నిర్మాణానికి గానూ మొదటి విడతలో చేపట్టిన నిర్మాణాలు పూర్తి కావడంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గొల్లబజార్‌లో 192, పెన్‌పహాడ్ మండలం సింగిరెడ్డిపాలెం గ్రామంలో 102, చివ్వెంల మండలం తిరుమలగిరి గ్రామంలో 80 ఇండ్లను అర్హులైన లబ్దిదారులకు లక్కీ డ్రా పద్ధతిలో ఎంపిక చేసి అధికారులు పంపిణీ చేశారు. కోదాడ నియోజకవర్గంలోని మొదటి విడతలో 400 ఇండ్లు నిర్మాణం చేపట్టగా, చిలుకూరు మండలం సీతారాంపురం గ్రామంలో 40 ఇండ్లను మాత్రమే పంపిణీ చేశారు. తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో 274, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 240 ఇండ్లు నిర్మించినా పంపిణీకి నోచుకోలేదు. 2016 సంవత్సరంలో మొత్తం 2,566 ఇండ్ల నిర్మాణానికి టెండర్లు ఖరారు కాగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. సూర్యాపేట నియోజకవర్గంలో 1116 ఇండ్ల నిర్మాణం చేపట్టగా ఇందులో 401 ఇండ్లు ఇప్పటికే నిర్మాణం పూర్తి కాగా ఇందిరమ్మ మూడవ విడతలో నిర్మించిన 384 ఇండ్లు పంపిణీ కి సిద్ధం గా ఉన్నాయి.దీని కోసం 15000 మంది దరఖాస్తులు చేసుకున్నారు. మిగతా ఇండ్ల పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. కోదాడ నియోజకవర్గ పరిధిలో వెయ్యి ఇండ్లు నిర్మాణం చేపట్టగా 814 ఇండ్లు నిర్మాణం పూర్తయ్యాయి. తుంగతుర్తి నియోజకవర్గంలో 450 ఇండ్లు నిర్మాణం జరుగుతుండగా 80 ఇండ్లు నిర్మాణం పూర్తయ్యాయి. మునగాల మండలంలోని కోదండ రామాపురంలో 50 ఇండ్ల నిర్మాణం పూర్తయింది. లబ్దిదారుల ఎంపిక జరిగింది. ఇళ్ళు పంపిణీ చేయాల్సివుంది. ఇంకా ఆకుపాములలో 40 కలకోవలో40 ఇండ్ల నిర్మాణం పూర్తయి లాటరీ ద్వారా లబ్దిదారుల ఎంపిక జరిగింది.అర్హులైన వారి జాబితా ను ఆమోద కోసం కలెక్టర్ కార్యాలయానికి పంపించారు. మునగాల మాధవరం గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండకల నిర్మాణం కొనసాగుతుంది.

యాదాద్రిభువనగిరి జిల్లాలో

జిల్లాకు 3620 మంజూరు కాగా ఇప్పటివరకు 1270 ప్రారంభమైనాయి. అందులో 829 పూర్తయినాయి. ఆలేరు 64, తుర్కపల్లి 40, మోట కొండూరు 40, ఆత్మకూరు 48, ఉప్పల్ పహాడ్ 45 ,వంగపల్లి 40 ,మాసాయిపేట 40 ,దండు మల్కాపురం 72,మోట కొండూరు 40 ,ఆత్మకూరు 48, సర్వేల్ 64 బీబీనగర్ 11 ,కొండమడుగు 36 ,పోచంపల్లి 126 ,జిబ్లాక్ పల్లి 36 పూర్తయినయి. భువనగిరిలో 530 నిర్మాణం పూర్తయినా డ్రెయినేజీ పనులు పూర్తిగా కాకపోవడంతో ప్రారంభించలేదు.

కొన్ని మండలాల్లో అసంపూర్తిగా.., కానరాని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

దేవరకొండ మండలం కొండభీమనపల్లిలో 25 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారు.పంపిణీ చేయడంలో ఆలస్యం జరగడంతో ఎలాంటి నివాసం లేని దరఖాస్తులు చేసుకున్న కొంతమంది సంవత్సరం క్రితం ఆక్రమించుకొని ,అందులోనే ఉంటున్నారు . చివరకు వారికి పట్టాలు అందజేశారు .220 దరఖాస్తులు వచ్చాయి. దేవరకొండ పట్టణ శివారులో 570 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టారు .నిర్మాణ పనులను చేపట్టి దాదాపు రెండేండ్లు గడుస్తున్నప్పటికీ పంపిణీకి నోచుకోలేదు. 2400 దరఖాస్తులు వచ్చాయి .ఈ నిర్మాణం చేపట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కొండభీమనపల్లి గ్రామస్తులకు కూడా పంపిణీ చేయాలని డిమాండ్ కూడా ఉంది .డబల్ బెడ్ రూమ్ నిర్మాణం చేపట్టిన స్థలం కొండ భీమనపల్లి గ్రామపంచాయతీకి చెందడంతో గ్రామస్తులు తమకు కూడా పంపిణీ చేయాలని పలుమార్లు డిమాండ్ చేశారు. దీంతో ఇండ్ల పంపిణీలు ఆలస్యం జరుగుతుంది. తిరుమలగిరి మండల, మర్రిగూడ మండలంలో డబుల్ బెడ్‌రూరం స్థలం గుర్తించలేదు. ఆలేరు మండలానికి సంబంధించి కొలనుపాక గ్రామంలో 64 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారు ఆ గ్రామానికి సంబంధించిన వారు 150 మంది దరఖాస్తు చేసుకున్నారు 64 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను 64 మందికి పంపిణీ చేశారు.నాంపల్లి మండలంలో ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం స్థలం గుర్తించడం కానీ, లబ్దిదారులను గుర్తించడం కానీ చేయలేదు.మఠంపల్లి మండలంలో ఒకేఒక గ్రామం యాతవాకిళ్లలో 20 ఇండ్లు నిర్మించి ఐదేళ్లు గడుస్తున్నా నేటికీ పంపిణీ జరగలేదు. గుండాల మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు శిలా ఫలకలకే పరిమితం. డబుల్ బెడ్ రూమ్ లు మండలంలో 3 గ్రామాలకు మంజూరయ్యాయి.కానీ పనులు ఎక్కడ ప్రారంభం కాలేదు. అడ్డగుడూర్ మండలంలో డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు కాలేదు, పనులు కూడా ఎక్కడ ప్రారంభం కాలేదు. దామరచర్ల మండలం లో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ఊసేలేదు.కొన్ని సంవత్సరాల క్రితం భూమిని కేటాయించగా , అభూమి పై తమకు పట్టాలు ఇచ్చారని కొందరు పేదలు అడ్డుకున్నారు. దీనితో ఆ ఊసే లేకుండా పోయింది.మునుగోడు మండలంలో ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం స్థలంను గుర్తించారు కానీ ఎలాంటి పనులు ప్రారంభించలేదు లబ్దిదారులను గుర్తించడం జరగలేదు.పెద్దవూరలో ఇంతవరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అవిషయాలు ఆధికారులకే తెలవదని చెప్పారు ఇంతవరకు మాకు ఏమి తెలియదని చెప్పారు.అనుములలో... ఇంతవరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు విషయాలు ఆధికారులకే తెలవదని చెప్పారు. కనీసం స్థల సేకరణ చేపట్ట లేదు. ఇంతవరకు మాకు ఏమి తెలియదని చెప్తున్నారు.పెన్‌పహాడ్ మండలంలోని సింగారెడ్డిపాలెంలో 126 ఇండ్లను నిర్మించి మొదటి విడతలో 102 అర్హులకు పంపిణీ చేశారు. చేదేళ్ల గ్రామంలో మొత్తం 125 ఇండ్లు ఉండగా, రెండవ విడతలో మొత్తం 375 దరఖాస్తులు వచ్చాయి. అర్హుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది.కొండమల్లేపల్లి మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం 400 మంది దరఖాస్తు చేసుకోగా అందులో 102 మందిని అర్హులుగా తేల్చి నిర్మించినటువంటి 30 ఇండ్లను లాటరీ ద్వారా 30 మంది లబ్దిదారులకు పట్టాలి ఇచ్చి అందజేశారు. చండూర్ మండలంలో ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం స్థలం గుర్తించడం కానీ, లబ్దిదారులను గుర్తించడం కానీ చేయలేదు. తుర్కపల్లి మండల కేంద్రంలో 40 ఇండ్లు నిర్మించి నాలుగేండ్లు గడుస్తున్నా ఇప్పటివరకు లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్లు పంపిణీ చేయలేదు. గరిడేపల్లి మండలంలోని ఖుతుబ్ షాపురం గ్రామంలో మొత్తం 25 ఇండ్లు ఉండగా 110 దరఖాస్తులు వచ్చాయి అర్హుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది. చింతపల్లి మండలంలో మొత్తం నాలుగు గ్రామపంచాయతీలో గడియ గౌరారం 25 మందికి పంపిణీ చేశారు. అనాజీపురం , చింతపల్లి గ్రామాల్లో 25ఇండ్లు కట్టారు. కానీ పంపిణీ జరగలేదు. నేల్వలపల్లి గ్రామంలో 20 ఇండ్లు అసంపూర్తిగా ఉన్నాయి. నార్కట్ పల్లి మండలంలో నక్కలపల్లి బ్రాహ్మణ వెల్లంల ఔరవాణి గ్రామాలలోడబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేశారు నక్కలపల్లి గ్రామంలో 80 ఇండ్లను నిర్మించడానికి ప్రణాళిక సిద్ధం చేసి కేవలం 72 ఇండ్లు నిర్మాణం చేపట్టారు .అందులో 64 పూర్తి చేశారు.8 నిర్మాణంలో ఉన్నాయి. 8 ఇంకా మొదలుపెట్టలేదు. బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో 150 డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం చేశారు .వాటి కోసం 750 మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్నారు. ఐదు సంవత్సరాలుగా నిర్మాణం చేసిన ఇండ్లను నేటి వరకు పంపిణీ జరగలేదు. ఔరవాణి గ్రామంలో 80 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించడానికి ప్రణాళిక సిద్ధం చేసి ఐదు సంవత్సరాలుగా నత్త నడక నిర్మాణం జరుగుతూ ఇంకా నిర్మాణ దశలోనే ఉన్నాయి.పెద్ద అడిశర్లపల్లి మండలంలోని గుడిపల్లి గ్రామపంచాయతీలో రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం కోసం రెండు సంవత్సరాల క్రితం స్థల పరిశీలన చేసి, ఆ స్థలం ఇండ్ల నిర్మాణానికి అనుకూలంగా లేకపోవడంతో కార్యరూపం దాల్చలేదు. దామరచర్ల మండలం లో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం ఊసేలేదు.కొన్ని సంవత్సరాల క్రితం దామరచర్ల లో భూమిని కేటాయించగా , అభూమి పై తమకు పట్టాలు ఇచ్చారని కొందరు పేదలు అడ్డుకున్నారు. దీనితో ఆ ఊసే లేకుండా పోయింది.

ఈ విషయంపై హౌజింగ్ పీడీ రాజుకుమార్‌ను వివరణ కోరేందుకు నవతెలంగాణ పలుమార్లు పోను చేయగా, మెస్సెజు పెట్టినా స్పందించలేదు.

కిరాయికి ఉంటున్న

దుడుగు నాగలక్ష్మి, ఆలేరు రూరల్



30ఏండ్ల కిందట కొలనుపాక గ్రామానికి వచ్చి నివాసముంటున్నాను. డబుల్‌బెడ్‌రూం ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నాం. ముందుగా అధికారులు పంచనామ చేసి మీకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వస్తదని మొదటి విడతలో చెప్పి రెండవ విడత తీసేసరికి నీకు రాదు అని చెప్పారు .ఎంత బతిమిలాడిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదు. నా అనుకున్న వారు నాకు ఎవరూ లేరు.

నాకు ఎలాంటి జాగలేదు

బోయిని ఎల్లమ్మ ,ఆలేరురూరల్



నాకు భర్త లేదు నేను వితంతువును మొదటి విడత లాటరీ తీయడంలో నా పేరు ఉంది తీరా డబుల్ బెడ్ రూమ్ ప్రారంభోత్సవానికి ముందు రోజు వేరే వాళ్ల పేరు ఆమోదించారు ఏమిటి అని ప్రశ్నించడంతో నీకు ఇల్లు లేదు జాగలేదు కానీ 3లక్షల రూపాయలు ఇల్లు కట్టుకోవడానికి ంంజూరు అప్పటివరకు చేస్తాంలే అంటున్నారు.

ఎన్నోఏండ్లుగా అద్దెఇంటిలో ఉంటున్నాం

రేముడాల అన్నమ్మ, హౌసింగ్‌బోర్డు మిర్యాలగూడ



20 ఏండ్ల నుండి ఇంటి, స్థలాల కోసం దరఖాస్తు పెట్టుకుంటే ఇల్లు మంజూరు కాలేదు.ఎన్నో ఏళ్లుగా అద్దే ఇండ్లలో కాలం వెల్లదీస్తున్నాం. అద్దెలు కట్టలేక సంపాదంత ఇంటి కిరాయిలకే సరిపోతుంది. ఎన్నిసార్లు ఆర్జీలు పెట్టుకున్నా డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు కావడం లేదు. ప్రభుత్వం ఇప్పుడైనా డబుల్ బెడ్ రూమ్ ఇలు మంజూరు చేసి సొంతింటి కల నెరవేర్చాలి.

భక్తులతో కిటకిటలాడిన పెద్దగట్టు

- దేవర పెట్టె తరలింపు
- హాజరైన మున్నామెంత బోయిన వంశస్థులు
- నేడు సూర్యాపేటకు మకర తోరణం తరలింపు


నవతెలంగాణ -చివ్వేంల/సూర్యాపేట

యాదవుల ఆరాధ్య దైవం.. తరతరాల ఆచారం.. మహిమాన్వితులకు ప్రతిరూపం.. గొల్లగట్టు(పెద్దగట్టు) జాతర. యాదవులు కుల దైవంగా ప్రసిద్ధి గాంచిన పెద్దగట్టు లింగమంతుల జాతర, తెలంగాణలోనే రెండో అతిపెద్ద జాతరగా పేరొందినది. పెద్దగట్టు జాతరకు నాలుగో రోజు భక్తజనం పోటెత్తుతోంది. రాష్ట్రం నలుమూలల నుంచి దారులన్నీ పెద్దగట్టు వైపునకే మళ్లాయి. భక్తకోటి జనమంతా దురాజ్‌పల్లి గుట్టకు బారులుదీరారు. పెద్దగట్టుపై జరుగుతున్న శ్రీ లింగమంతుల స్వామి జాతర నాలుగో రోజులు బుధవారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నెలవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెంతబోయిన వంశస్థులు నిద్ర ఘట్టంలో భాగంగా కేసారం చేరుకొని అక్కడి నుంచి ఉదయాన్నే లేచి పెద్దగట్టు కు చేరుకున్నారు. అనంతరం చంద్రపట్నం వద్ద మొక్కులు చెల్లించి దేవరపెట్టెను కదలించారు. అనంతరం చౌడమ్మ తల్లికి నెలవారం పిల్లను బలిచ్చి గొర్రె మాంసాన్ని మున్నా, మెంతబోయిన, బైకాన్లు మూడు భాగాలు పంచుకొని ప్రసాదంగా స్వీకరించారు. దీంతో నెలవారం కార్యక్రమం పూర్తయ్యింది.



దేవరపెట్టే తరలింపు...

యాదవ సంప్రదాయం ప్రకారం మెంతబోయిన వంశస్థులు కేసారం గ్రామంలో రాత్రి నిద్ర చేసి కుటుంబ సభ్యులతో పెద్దగట్టు వద్దకు చేరుకొని దేవరగుడి నుండి మందగంప, కొత్తకుండల, గొర్రెను పట్టుకొని ఊరేగింపుగా పెద్దగట్టుకు చేరుకున్నారు. విడిది ప్రాంతంలో మున్నా, మెంతబోయిన వంశస్థులు కేసారం గ్రామం నుంచి తెచ్చిన పాలు, రెండు కొత్తకుండలో పోసి మూడు సార్లు పొంగిస్తారు. తర్వాత ఒక కుండలో బియ్యం, బెల్లం, పసుపు, పాలు పోసి మరొక కుండలో బియ్యం, చక్కెర పోసి బోనాలుగా వండి బైకాని వాయిద్యాల మధ్య మున్నా,మెంతబోయిన వారు రెండు బోనాలను లింగమంతులస్వామి, చౌడమ్మ తల్లి గర్భగుడి వద్దకు ఊరేగింపుగా వచ్చారు. వారు తెచ్చిన బోనాలను



లింగమంతుల స్వామి చౌడమ్మలకు నైవేద్యంగా పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. బైకాని వారు వైద్యాలు వైపుండగా మున్నా మెంతబోయిన వారు లింగా.. ఓలింగా అంటూ చంద్రపట్నంపై ఉన్న దేవరపెట్టెను కదిలించి ఎత్తి పక్కన పెట్టారు. ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం మున్నా మెంతబోయిన వారు చంద్రపట్నం ముందు ఉన్న బోనాలను కొత్తగుడ్డలో ఎత్తి తీసుకుపోయి ఆలయం ముందున్న పుట్టలో పోశారు దీంతో కార్యక్రమం ముగిసింది. అనంతరం దేవరపెట్టే ను కేసారం గ్రామానికి తరలించారు.

ప్రముఖుల దర్శనం...

బుధవారం దురాజ్ పల్లి లింగమంతుల స్వామిని జెడ్పీ చైర్ పర్సన్ గుజ్జా దీపికా, మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ తో పాటు పలువురు ప్రముఖులు స్వామి దర్శించుకున్నారు.

అధికారుల కొరడా...

పెద్దగట్టు జాతరలో నాలుగవ రోజు వ్యాపారస్తులపై కొరడా ఝులిపించారు. అధిక ధరలకు అమ్ముతున్న వ్యాపారస్తులపై కేసులు నమోదు చేశారు. తూనికల కొలతల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి నలుగురు వ్యాపారస్తులపై కేసులు నమోదు చేశారు.



నేడు మూల విరాట్....

అలంకరణకు ఉపయోగించే మకరతోరణం తొలగిస్తారు. దీంతో ఐదు రోజుల పాటు జరిగే పెద్దగట్టు జాతర ముగుస్తుంది.శంభులింగా అంటూ ఐదు రోజుల పాటు స్వామివారిని పూజించిన లింగమంతుల స్వామి భక్తులు తిరిగి తమతమ స్వగ్రామాలకు పయన మవుతారు. నాదిగా సంప్రదాయంగా, లింగమంతుల ఆచారంగా వస్తున్న గొల్లగట్టు జాతరలో మొక్కులు చెల్లించి రెండేండ్ల తర్వాత మరోమారు ఇంతే ఘనంగా జాతరకు వస్తామని లింగ మంతుల స్వామికి చెప్పి మరీ వెళ్తారు. ఐదురోజుల పాటు కొండకోనల్లో ఆటపాటలతో భేరీల చప్పుళ్ళతో ఆ లింగమయ్య నామస్మరణలో భక్తులు ఆనంద పారవశ్యంతో పెద్దగట్టు జాతర నిర్వహిస్తారు.

జాతరలో బాలకార్మికలు భిక్షాటన

అధికారులు జాతర ఏర్పాట్లు చేసిన చోట ఆలయ మెట్ల వద్ద బాలకార్మికులు వేశాధారణలతో కాలిన గాయాలతోను, చేతులకు కాళ్లకు గుడ్డలు కట్టుకొని మెట్లపై పడుకోపెట్టి భిక్షాటన చేస్తున్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు ఆ పసి పిల్లలు ను చూస్తూనే వెళ్తున్నారు కాకీ బాల కార్మికుల సంక్షేమం వారికున్న చట్టాలు గుర్తుకు రావటం లేదు.

కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన ఆర్డీవో

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మండలంలోని యాదిగిరిపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం ఆర్డీఓ చెన్నయ్య సందర్శించారు. వృద్ధులకు చేస్తున్న కంటి పరీక్షలను ఆయన నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి చూపు లేని వారు ఉండకూడదని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ప్రజలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఉచిత మందులు, అద్దాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మిగిలిన రైతు బంధు వెంటనే ఇవ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిగిలిన రైతుబంధు వెంటనే ఇవ్వాలని రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. హైదరాబాద్ రాష్ట్ర రైతుబంధు కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పల్లారాజేశ్వర్‌రెడ్డిని బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. నల్లగొండ జిల్లాలో నాలుగు లక్షల 70 వేల 636 మంది రైతులకు 555.78 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో ఇప్పటి వరకు జమ అయ్యాయని, ఇంకా 8 వేల మందికి రైతుబంధు అందలేదని, రైతులకు రావలసిన రైతుబంధు 39 కోట్ల రూపాయలు మాత్రమే ఉన్నాయని వారందరికి ఖాతాలో జమ చేసే విధంగా చూడాలన్నారు. చివరి రైతు వరకు అందే విధంగా ప్రయత్నించాలని కోరారు. ఆయన వెంట పాధురి సంజీవరెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పులిజగదీశ్‌బాబు ఉన్నారు.

రోడ్డు విస్తరణకు కసరత్తు మొదలు...

- త్వరలో నార్కట్‌పల్లిలో బటర్ ఫ్లై డివైడర్‌తో సుందరంగా రోడ్లు..
- రోడ్డుకు ఇరువైపులా 50 ఫీట్లు విస్తరణ
- 22 కోట్లతో మంజూరు ఉత్తర్వులు జారీ



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

గత 40 ఏళ్లుగా ఎదురుచూస్తున్న నార్కట్‌పల్లి పట్టణ విస్తరణకు ఎట్టకేలకు మోక్షం లభించనుంది. రోడ్లు, భవనాలశాఖ అధికారులు రోడ్డుకు విస్తరణ చేసేందుకు కసరత్తు మొదలు పెట్టారు. ఇప్పటికే పట్టణంలో ఇరుకుగా ఉన్న రహదారిని విస్తరణ చేయడానికి సర్వేని ప్రారంభించారు. బుధవారం పట్టణంలో రోడ్లు, భవనాల అధికారులు సర్వేలు నిర్వహించి విస్తరణకు దిశా నిర్దేశించారు. రోడ్డుకు ఇరువైపులా నిర్మించి ఉన్న భవనాలు తాత్కాలికంగా ఉన్న నిర్మాణాలను తొలగించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు.

త్వరలో నార్కట్‌పల్లిలో బటర్ ఫ్లై డివైడర్‌తో సుందరంగా రోడ్లు..

అనాదిగా వెనుకబడిన నార్కట్‌పల్లి పట్టణం త్వరలోనే బటర్ ఫ్లై విద్యుత్ దీపాలతో డివైడర్ నిర్మాణం చేసి అత్యంత సుందరంగా తీర్చిదిద్దేందుకు ఆర్ అండ్‌బీ అధికారులు ప్రత్యేకంగా నమూనాను సిద్ధం చేస్తూ కసరత్తు మొదలుపెట్టారు. సర్వే అనంతరం టెండర్ ప్రక్రియ మొదలుపెట్టి విస్తీర్ణ కార్యక్రమాన్ని పూర్తి చేయనున్నారు.

రోడ్డుకు ఇరువైపులా 50 ఫీట్ల విస్తరణ

నార్కట్‌పల్లి పట్టణంలో పాత జాతీయ రహదారి 9 ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా పట్టణంలో రోడ్డు మధ్యలో నుంచి రోడ్డుకు ఇరువైపులా 50 ఫీట్ల విస్తరణకు సిద్ధం చేస్తున్నట్లు ఆర్ అండ్ బీ అధికారులు పేర్కొంటున్నారు. పట్టణంలో మూడున్నర కిలోమీటర్లు విస్తరణకు కావలసిన అన్ని హంగులను సంసిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

22 కోట్లతో మంజూరు ఉత్తర్వులు జారీ

పాత జాతీయ రహదారి 9 ని విస్తరించేందుకు ఉన్న అడ్డం కులను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 22 కోట్లు మంజూరు చేస్తూ గత రెండు నెలల క్రితమే ఉత్తర్వులు జారీ చేసింది. రోడ్డు విస్తరణ కోసం ఆర్ అండ్‌బీ అధికారులు కసరత్తు మొదలు పెట్టారు.

చలో అసెంబ్లీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-నల్లగొండ



ఫిబ్రవరి 9న చేతి వృత్తిదారులకు ఇండ్లు, స్థలాలు, బడ్జెట్ వాటా పెంచాలని నిర్వహించే చలో అసెంబ్లీ ధర్నాలో పెద్ద ఎత్తున చేతి వృత్తిదారులు పాల్గొని జయప్రదం చేయాలని చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగిన చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా సదస్సుకు ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం నిర్వహిస్తున్న బడ్జెట్ సమావేశాల్లో వృత్తిదారులకు కేటాయించిన బడ్జెట్ వృత్తిదారులను మోసం చేసే విధంగా, వారి అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగపడకుండా ఉందన్నారు. జనాభాలో అత్యధిక భాగంగా ఉన్న ప్రజల అభివృద్ధి కోసం బడ్జెట్‌లో అత్యధికంగా వాటా ఇవ్వకుండా ఆ వర్గాలను ఎలా అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. రోజురోజుకు వృత్తులు కోల్పోయి ఉపాధి లేకుండా వృత్తులను వదిలేసి వలసలు పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఇంత కాలమైనా ఇంకా కూడు, గుడ్డ, ఇంటి స్థలాల కోసం అడుక్కోవలసిన దుస్థితి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని విమర్శించారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో పెట్టిన బడ్జెట్‌ను సమీక్షించి అత్యధిక వాటా ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం 25 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం వేస్తున్న జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ ఇండ్లు, స్థలాలు, పెన్షన్లు ఇవ్వాలని సదస్సులో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కొండా వెంకన్న, చౌగాని సీతారాములు, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు కందగట్ల గణేష్, రజక వృత్తిదారుల సంఘం నాయకులు చెరుకు పెద్దలు, పీ.శ్రీనివాసులు, మత్స్య కార్మిక సంఘం నాయకులు సైదులు, వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వరికుప్పల ముత్యాలు, కంసాలి వృత్తిదారుల సంఘం నాయకురాలు ఎస్.పల్లవి, జే. రాఘవేంద్ర, వృత్తి సంఘాల నాయకులు కర్నాటి మల్లేశం, జేరిపోతుల ధనంజయ, సాగర్ల మల్లేశం, అయితరాజు నరసింహ, అయిత రాజు యాదయ్య, తదితరలు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన రాష్ట్ర బడ్జెట్

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యారంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కొర్ర సైదానాయక్ ఆరోపించారు. బడ్జెట్‌లో నిధులు తక్కువ కేటాయించినందుకు నిరసిస్తూ బుధవారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మరొకసారి విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. మొత్తం బడ్జెట్ 2,90396 కోట్లల్లో కేవలం 19093 కోట్ల కేటాయింపులు 6.57 శాతంకి మాత్రమే పరిమితం చేయడం విద్యారంగం పట్ల ప్రభుత్వ వైఖరి అర్ధమవుతుందన్నారు. పాఠశాల విద్యాశాఖకు కేవలం 16092 కోట్లు (5.54శాతం), ఉన్నత విద్యకు 3001 కోట్లు (1శాతం) కేటాయించారని తెలిపారు. మొత్తం బడ్జెట్ల కనీసం 10శాతం నిధులు కూడా కేటాయించలేదని విమర్శించారు. విద్యారంగం పట్ల ప్రభుత్వ చిత్త శుద్ధి ఏ రకంగా ఉందో మనకు అర్ధమవుతుందన్నారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు యూనివర్సిటీ లో ఉన్న ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి కూడా సరిపోవు అన్నారు.నేడు పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచలేదని, విద్య రంగం అభివృద్ధి చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోలేకపోయిందన్నారు. యూనివర్సిటీలో పరిశోధన చేసే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.15000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం యూనివర్సిటీలపైన ప్రత్యేక దృష్టిపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మూడవత్ జగన్‌నాయక్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆకాష్, సమద్, లోకేష్, ఆనంద్, అఖిల్, సాయి, ఈశ్వర్, పండు, శ్రీకాంత్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాలను బుధవారం స్థానిక జాతీయ రహదారిపై దగ్ధం చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుడిగ వెంకటేష్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి కేవలం 19093 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయం, గత సంవత్సరం కంటే నిధులు తగ్గించడం సరికాదన్నారు. విద్యారంగానికి 30శాతం నిధులు ప్రభుత్వ కేటాయించాలని డిమాండ్ చేశారు. చాలీచాలని బడ్జెట్‌తో విద్యారంగాభివృద్ధి ఎలా సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రాహుల్, చందు, శ్రావణ్, అనిల్, రాజు, రవి, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.



రేపు ఉచిత కంటి వైద్యశిబిరం

నవతెలంగాణ-నల్లగొండ

తెలంగాణ రాష్ట్ర ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 10న జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ భవనంలో మహాలక్ష్మి కంటి ఆస్పత్రి వనస్థలిపురం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జగదీష్ చంద్ర, ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. పోలీస్ భద్రతా కార్డులు, హెల్త్ కార్డులు ఉన్న వారికి కంటి ఆపరేషన్లు ఉచితంగా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8వ తేదీన అవార్డు ప్రధానం చేయడానికిగాను సామాజిక, ఆర్థిక, సాధికారత రంగాలలో అసాధారణ పరిస్థితులలో విశేష కృషిచేసిన నల్లగొండ జిల్లా మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తుల కోరుతున్నట్టు జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల, సంక్షేమ శాఖ అధికారిని సుభద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా అభ్యర్థులు ఈనెల 20వ తేదీ లోపు tgsrcw@gmail.com ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన సుంకరి రాము ఇటీవలే మృతి చెందడంతో విషయం తెలుసుకున్న గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తా అమిత్‌రెడ్డి బుధవారం మృతుడి కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపి, పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ట్రస్టుసభ్యుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మర్రి అబ్బయ్య, ట్రస్టు సభ్యులు గుత్తా రవీందర్ రెడ్డి, రూపని ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

జీపీ కార్మికుల పాదయాత్రను జయప్రదం చేయండి



నవతెలంగాణ-దామరచర్ల

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ సిబ్బంది చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ బీ.దయనంద్ కోరారు. బుధవారం దామరచర్లలో పాదయాత్ర పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 పెంచాలని, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించి, పర్మినెంట్ చేసి కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సాగుతున్న పాదయాత్రలో ఉద్యోగ కార్మికులందరూ పాల్గొనాలని, ఈ పాదయాత్రకు వివిధ ఉద్యోగ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు వాడపల్లి శ్రీరాములు, గ్రామపంచాయతీ గౌరవ అధ్యక్షులు మహమ్మద్ జహీర్, మండల ప్రధాన కార్యదర్శి సైదులు, మండల సీఐటీయూ సహాయ కార్యదర్శి ఎస్‌కే. సుభాని, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్‌లు

- ఎస్పీ కే.అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ



ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని ఎస్పీ కే.అపూర్వరావు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా సరియైన పత్రాలు, రాంగ్ డ్రైవింగ్, నో హెల్మెట్, ట్రిపుల్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్, నో పార్కింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, విత్ ఔట్ సీట్ బెల్ట్, డ్రంక్ అండ్ డ్రైవ్ లాంటి వాటిపై టు విల్లర్స్ వాహనాలు 388, త్రి విల్లర్ వాహనాలు 14, ఫోర్ విల్లర్స్ వాహనాలు 114, ఇతర వాహనాలు 52 మొత్తం 568 వాహనాలపై కేసు నమోదు చేసి రూ.2,04,200 ఫైన్ విధించినట్టు తెలిపారు. వాహన దారులు వాహనానికి సంబందించిన సరియైన పత్రాలు వెంట ఉంచుకోవాలని పేర్కొన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులకు చర్యలు తప్పవన్నారు. అలాగే బహిరంగ ప్రదేశాలలో, పబ్లిక్ ప్లేస్‌లలో మద్యం తాగితే చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం



నవతెలంగాణ-నకిరేకల్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్ పేర్కొన్నారు. బుధవారం నకిరేకల్ పట్టణంలో హాత్ సే హాత్ జోడోయాత్ర పాదయాత్ర రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వారికి వివరిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి సుంకర బోయిన నరసింహ, మాజీ ఎంపీపీ లింగాల మల్లీశ్వరి వెంకన్న, డీసీసీ కార్యదర్శి యాస కరుణాకర్ రెడ్డి, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు రాచకొండ లింగయ్య గౌడ్, నాయకులు బొప్పని యాదగిరి, నకిరేకంటే శ్రీను, వంటేపాక వెంకన్న, స్వప్న, వెంకటమ్మ సుంకర సైదులు, మేడి నాగరాజు, కొండ నారాయణ, సిహెచ్.శ్రీరంగం పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు భరోసా

నవతెలంగాణ-దేవరకొండ



కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పేదింటి ఆడబిడ్డలకు భరోసాని ఎమ్మెల్యే రమావతి రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేరేడు గుమ్ము మండలానికి చెందిన ఐదుగురు లబ్దిదారులకు ఆయన కళ్యాణ లక్ష్మి చెక్కులను, చీరలను పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి కృష్ణ, నరేష్, జవహర్లాల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలను సందర్శించిన ఎన్జీ విద్యార్థులు

నవతెలంగాణ-నల్లండకలెక్టరేట్



నాగార్జున ప్రభుత్వ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలను బుధవారం ప్రత్యక్షంగా సభలు నడుస్తున్న తీరును సభలో బడ్జెట్‌పై జరుగుతున్న చర్చను గ్యాలరీ ద్వారా వీక్షించారని రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఘన్ శ్యామ్ మాట్లాడుతూ విద్యార్థులు అకాడమిక్ విషయాలతో పాటు, శాసన వ్యవస్థ, భారత రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడంతో పాటు శాసనసభ సమావేశాలు జరిగే తీరు ఎడ్యుకేషన్ టూర్‌లో భాగంగా ప్రత్యక్షంగా వీక్షించడం ద్వారా సమాజంలోని వివిధ రంగాలలో రాజ్యాంగ అమలు తీరును అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం, గ్రంథాలయం, సందర్శించడం ద్వారా డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఉన్నత విద్యలో భవిష్యత్తులో రాణించటానికి విద్యా విషయక పర్యటన ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు యాదగిరి రెడ్డి, వేణు, దీపిక, మల్లేశం, ఆర్ట్స్ గ్రూపు విద్యార్థులు ఈ ఎడ్యుకేషనల్ టూర్‌లో పాల్గొన్నారు.

యాదవులకు కేసీఆర్ పెద్దపీట

బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి యాదవులకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి తెలిపారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని మర్రిగూడలో లింగమంతుల స్వామి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ యాదవుల ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పేద యాదవుల కుటుంబానికి గొర్ల పంపిణీ చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మాజీ ఎంపీపీ నారబోయిన బిక్షంయాదవ్, ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షుడు మర్రి సత్తయ్యయాదవ్, మాజీ ఎంపీటీసీ కడారి యాదయ్యయాదవ్, దొండ మల్లేష్ యాదవ్, సుంకరబోయిన పెద్దలు యాదవ్, కుర్ర రామచంద్రు యాదవ్, బుర్ర యాదయ్య యాదవ్, నగేష్‌యాదవ్, కుమ్మనబోయిన శంకర్‌యాదవ్, వంగూరి మహేష్ యాదవ్, సుంకరబోయిన రాములు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఎస్ఆర్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జేఈఈ మెయిన్స్ మొదటి సెషన్ ఫలితాల్లో నల్లగొండ పట్టణంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాల విజయ ఢంకా మోగించింది. కళాశాల స్థాపించిన రెండెండ్లలోనే అత్యున్నత ఫలితాలు సాధించింది. గత నెల జరిగిన జేఈఈ మెయిన్స్ మొదటి సెషన్ పరీక్షలకు మొత్తం 16 మంది విద్యార్థులు హాజరవగా 8 మంది అత్యున్నత ఫలితాలు సాధించారు. మంగళవారం విడుదలైన ఫలితల్లో ఎస్ఆర్ విద్యార్థులు ఆర్. దత్తు నాయక్ 94.79శాతం, భరత్ 92.84, శేఖర్ 90.08, మణిదీప్ 88.22, స్ఫూర్తి 82.43, సాయి 81.95 శాతం మార్కులు సాధించారు. వీరిని ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మెన్ వరాదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, సీఈఓ సురేందర్‌రెడ్డి అభినందించగా జిల్లా జోనల్ ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ జోనల్ ఇంచార్జి సతీష్‌రెడ్డి, ప్రిన్సిపాల్‌లు నాగిరెడ్డి, అరుణ్‌కుమార్, కమలాకర్, ఏఓ సరితారెడ్డి, అధ్యాపకులు పుష్ప గుచం ఇచ్చి సన్మానించారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
గురువారం 09 ఫిబ్రవరి 2023



శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహాస్వామి రథోత్సవం

నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బుధవారం రాత్రి స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారిని రథోత్సవం పై వీధుల వెంట తిప్పుతూ ప్రజలు తమ మొక్కలను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, ఆలయ చైర్మెన్ చిల్లాంచర్ల విద్యా సాగర్,స్థానిక సర్పంచ్ బైరబోయిన సునీత రామ లింగయ్య,ఎంపీటీసీ కనుకు పద్మ శ్రీనివాస్,ఉప సర్పంచ్ పులిచేర్ల ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కడారి నరేష్లి, ధర్మకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.



వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు చర్యలు

పెన్‌పహాడ్ :మండలపరిధిలోని పోట్లపహాడ్ గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి డి.రామారావ్ నాయక్ బుధవారం వరి పంటలో కాండం తొలుసు పొరుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వరిపంట పొలాలను సందర్శించి మాట్లాడుతూ ముఖ్యంగా వరి పంటలో కాండం తొలుచు పురుగు ఆశిస్తుందని, దాని నివారణకు కార్టాఫ్ హైడ్రో క్లోరైడ్ 2 గ్రా. లేదా క్లోరంట్రిప్రోలే 0.3 మిల్లీ లీటర్లు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్, వ్యవసాయ విస్తరణ అధికారి జ్యోస్న, రైతులు రామినేని కృష్ణయ్య, ఎల్లమ్మ, వెంకన్న, నారాయణ, పీతా ంబరరెడ్డి, జగన్‌రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.



జాన్‌పహాడ్ రోడ్డును 30 ఫీట్ల వరకు మాత్రమే వెడల్పు చేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల లోని జాన్ పహాడ్ రోడ్డును 30 ఫీట్ల మేర వెడల్పు చేస్తే సరిపోతుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. బుధవారం ఆయన స్థానిక ఆ పార్టీ కార్యాలయం ప్రజాభవన్‌లో పాత్రికేయులతో మాట్లాడుతూ... స్థానిక శాసనసభ్యులు జోక్యం చేసుకొని, 33 ఫీట్లు కాకుండా 30 పీట్ల మేరకు రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన స్థానిక ఎమ్మెల్యేను పత్రిక ముఖంగా కోరారు . నేరేడుచర్ల చుట్టూ అవుటర్ రింగ్ రోడ్డు లాగా బైపాస్ రోడ్డు ఉన్నదని దాన్ని డెవలప్ చేస్తే సరిపోతుందని అవసరమైతే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి పాత్రికేయుల సాక్షిగా అన్ని ప్రజాసంఘాల సాక్షిగా రోడ్డు వెడల్పు చేయాలని, ఏకపక్షంగా నాలుగు గోడల మధ్య కూర్చొని తీర్మానాలు చేయడం సమంజసం కాదని హితవు పలికారు.

కనకదుర్గమ్మ జాతర సందర్భంగా కోలాటపోటీలు

నవతెలంగాణ-చిలుకూరు

మండలంలోని బేతవోలు గ్రామంలో ఈనెల 10వ తేదీన కనకదుర్గమ్మ జాతర సందర్భంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కోలాటం పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి నాగాటి చిన్న రాములు తెలిపారు. బుధవారం మండలంలోని బేతవోలు గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కనకదుర్గమ్మ జాతరను గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనదలచిన వారు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు .ఈ జాతరకు ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి , ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, బుర్రి శ్రీరాములు మేదరమెట్ల వెంకటేశ్వరరావు హాజరుకానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బత్తిని వెంకటయ్య ఎగడి లింగయ్య పెళ్లి వీరమల్లు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సతీష్ మృతి తీరని లోటు

నవతెలంగాణ-మద్దిరాల



బీఆర్ఎస్ యువజన నాయకులు, వెలుగు సతీష్(29) అకాల మృతి పార్టీకి,ఆయన కుటుంబానికి తీరని లోటని జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు ఎస్.ఎ.రజాక్ అన్నారు. బుధ వారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డితో కలసి మృత దేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళ వారం కుటుంబ సభ్యుల తో కలసి పెద్ద గట్టు జాతరకు వెళ్లి పిల్లలతో ఆనందంగా గడిపి ఇంటికి వచ్చే సమయంలో గుండె పోటు కు గురై మరణించడం చాలా బాధాకరమన్నారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ దుగ్యాల రవీందర్ రావు గ్రామ సర్పంచ్ వెలుగు వెంకన్న, పార్టీ మండల నాయకులు నాగెల్లి శ్రవణ్ కుమార్ వుబ్బని జ్ఞాన సుందర్, ఫరీద్, తాందారి ప్రతాప్‌గౌడ్ ఉన్నారు.

కూలీలకు ఉపాధిపనులు కల్పించాలి

- వ్యకాస జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు

నవతెలంగాణ-మునగాల

వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులు కల్పించి వలసలు నివారించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు. బుధవారం మండలం లోని ఆకుపాముల నర్సింహాపురం గ్రామాల్లో సంఘ సభ్యత్వ నమోదు కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు రోజుకు 600 కూలి ఇవ్వాల ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీ లకు పనులు లేని కారణంగా ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని ఆ వేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం యం త్రాంగం నిర్లక్ష్యం వలన కూలీలు ఆంధ్ర ప్రాంతానికి వలస బాట పట్టారని తెలి పారు. ఉపాధి హామీచట్టాన్ని అమలు చేయని అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపొంగు జానయ్య, సంఘం జిల్లా కమిటీ సభ్యు లు ఆరే రామకృష్ణారెడ్డి, నాయకులు తోకల లక్ష్మ య్య గుండు కరుణాకర్, వ్యవసాయ కూలీ మేట్లు వెంకటమ్మ, కేశగాని జానమ్మ, వెంకటమ్మ, లక్ష్మయ్య, వెంకన్న, పాల్గొన్నారు.



ప్రజాపోరాటాలు నిర్వహించడంలో సీపీఐ(ఎం) ముందంజ

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాటం చేసే విధానంలో సీపీఐ(ఎం) ముందుంటుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. బుధవారం మండలంలోని తాటిపాముల గ్రామంలో ఆ పార్టీపార్టీ అనుబంధ సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇంటింటా సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రజా సమస్యలను ప్రజల వద్దకు చేర్చి ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి సాధించేంతవరకు సీపీఐ(ఎం) పోరాడుతుందన్నారు. గ్రామాలలో చాలామంది నిరుపేదలకు ఇండ్లు, స్థలాలు లేక అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని డబల్ బెడ్ రూమ్ నిర్మించిన స్థలాల వద్ద వెంటనే అర్హులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి, బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, మండల కార్యదర్శి గుమ్మడవెళ్లి ఉప్పలయ్య, మండల నాయకులు లక్ష్మీ, యాదగిరి, సోమన్న, అబ్రహం, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నెరవేరుతున్న వందపడకల ఆస్పత్రి కల

- సీఎం కేసీఆర్, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గ ప్రజల కల సాకారం కాబోతున్నదని,రోగులకు మెరుగైన వైద్యం అందనున్నదని, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన తుంగతుర్తిలో ప్రస్తుతం ఉన్న 30 పడకల ఆసుపత్రిని,100 పడకల ఆసుపత్రిగా మార్చడానికి భవన నిర్మాణం కోసం, మౌలికవసతుల నిర్మాణం కోసం దాదాపు 45 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఉత్తర్వులు జారీ కావడం చేత, బుధవారం బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి,సీఎం కేసీఆర్,మంత్రులు జగదీశ్వర్ రెడ్డి, హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల ఇబ్బందులను చూసిన ఎమ్మెల్యే పలుమార్లు ముఖ్యమంత్రి కేసీఆర్, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని అన్నారు.వంద పడకల ఆసుపత్రి మంజూరుతో పేద ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి ,జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ రమేష్ గౌడ్ ,మాజీ వైస్ ఎంపీపీ దొంగరి శ్రీనివాస్,తునికి సాయిలు,ఎల్లబోయిన బిక్షం, మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



యాత్రను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఏఐసీసీ ఆదేశాల మేరకు ఈనెల 6వ తేదీ నుండి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అంతా జయప్రదంచేయాలని టీపీసీసీ జాయింట్ సెక్రెటరీ ఎండి రాజేష్ కోరారు. .బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని గడపగడపకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు, 2003లో వైఎస్ చేపట్టిన పాదయాత్ర వల్లనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు రేవంత్ రెడ్డి చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుండి మంచి స్పందన ఉందని అనేక సమస్యలు ప్రజలు రేవంత్ రెడ్డికి తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాశం రామరాజు ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సుదర్శన్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బెంజిమెన్ ఆజ్మతుల్లా రాము కోల మట్టయ్య కంకణాల పుల్లయ్య సుబ్బరాజు జగన్ సైదులు పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.



రాజకీయాలు కాదు.. యువకుల భవిష్యతే ముఖ్యం

- మారో మారు ఉదారతను చాటిన మంత్రి జగదీశ్‌రెడ్డి
- నిర్వహణ లోపంతో డైరీలో నష్టపోయిన దళిత యువకుడికి ఆపన్నహస్తం
- మరో నాలుగు బర్రెల కోసం రెండు లక్షలు ఇస్తానన్న మంత్రి
- మంత్రి పెద్ద మనస్సుకు జై కొట్టిన బీజేపీకి చెందిన శ్రీకాంత్

నవతెలంగాణ-సూర్యాపేట



రాజకీయాలు ముఖ్యం కాదు... యువకుల భవిష్యత్తునే తనకు ముఖ్యం అని మరోసారి తన ఉదారత ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి చాటి చెప్పారు. పెన్ పహాడ్ మండలం మాచారం గ్రామానికి చెందిన శ్రీకాంత్ బీజేపీ కార్యకర్త గా ఉన్నాడు. రెండేండ్ల క్రితం ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ తో దళిత కుటుంబాలకు డెయిరీ యూనిట్లు మంజూరు చేసింది. ఇందులో భాగంగా శ్రీకాంత్ కు కూడా డెయిరీ యూనిట్ మంజూరు అయింది. యూనిట్ లు మంజూరు చేసే క్రమం లో పార్టీలు చూడవద్దని మంత్రి ఆదేశాలను పాటించిన అధికారులు, శ్రీకాంత్ కు డెయిరీ మంజూరు చేశారు. హర్యానా గేదె లను తెచ్చిన శ్రీకాంత్ నిర్వహణ లోపం, అవగాహన లోపం తో తన వల్ల కాదని వాటిని అమ్మేశాడు. ఈ క్రమం లో బ్యాంక్ రుణం మిగిలిపోయింది.ఈ క్రమంలో మంగళ వారం కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించడానికి మాచారం గ్రామానికి వెళ్ళిన మంత్రి జగదీష్ రెడ్డి ని శ్రీకాంత్ కలిశాడు.మీరు లోన్ ఇవ్వడం వల్లే తనకు నష్టం వచ్చిందని శ్రీకాంత్ చెప్పడం తో డెయిరీ నిర్వహణ లో అవగాహన రాహిత్యానికి తోడు అమాయకత్వానికి కోపం వ్యక్తం చేస్తూనే మంత్రి శ్రీకాంత్‌ను దగ్గరకు తీసుకుని డెయిరీ నిర్వహణ లోపం తోనే నష్టం వాటిల్లందని పలు సూచనలు చేశారు. నీకు నిజంగా బాగుపడాలనే ఉద్దేశ్యం ఉంటే మారో రెండు లక్షలు నెను ఇస్తాను, మళ్లీ డైరీ యూనిట్ స్టార్ట్ చేయమని శ్రీకాంత్ కు మంత్రి సవాల్ విసిరారు.తన పార్టీ కాదని తెలిసి కూడా మంత్రి తనకు రెండు లక్షలు ఇస్తాననడంతో షాక్ తిన్న శ్రీకాంత్ చెమ్మగిల్లిన కళ్ళ తో మంత్రిని హత్తుకొని కృతజ్ఞతలు తెలిపాడు. పార్టీల పేరుతో యువకులను రెచ్చ గొట్టి రాజకీయాలు చేసే నాయకులను చూశాను కానీ,యువకులు శ్రేయస్సు కోసం తపించే నాయుకుడు జగదీష్ రెడ్డి అని శ్రీకాంత్ ఈ సందర్భంగా కొనియాడారు.



పచ్చబొట్లు, ప్రత్యేకటాటూలు వేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డీఎంహెచ్ఓ కోటాచలం

నవతెలంగాణ-చివ్వెంల

పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరలో ప్రత్యేక పచ్చబొట్లు , ప్రత్యేక టాటూ లు వేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం అన్నారు. పచ్చబొట్లు వేసే వారి వద్దకు ప్రత్యేక బృందాలను పంపించి వారు వేసే విధానాన్ని గమనించారు. పచ్చబొట్లు వేసే వారు ఎవరైనా అప్పటికప్పుడు కొత్త నీడిల్ ఉపయోగిస్తున్నారా లేదా అని వినియోగదారులు గమనించాలని కోరారు. పాత నీడిల్ లు వాడవద్దని హెచ్చరించారు . దీనివల్ల హెచ్ఐవి మరియు ఇతర వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని అన్నారు. డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ హర్షవర్ధన్ పచ్చబొట్లు వేసే వారి వద్దకు వెళ్లి వారు వేసే విధానాన్ని పరిశీలించారు. వీరి వెంట జిల్లా అసంక్రమిత వ్యాధుల అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ,భూతరాజు సైదులు తదితరులు ఉన్నారు.



కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ గూడెం శ్రీనివాస్

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండల పరిధిలోని అంజలిపురంలో సర్పంచ్ రామనర్సమ్మ అధ్యక్షతన నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధశారం ఎంపీపీ గూడెపు శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల పజలకు ఉపయోగపడేలా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ఉపసర్పంచ్ భాస్కర్‌రెడ్డి, ఎంపీట షేక్ మౌలానా, గ్రామమకార్యదర్శి నరేష్, హెల్త్ డిపార్మెంట్ రరరరర ప్రజలైనటువంటి గోలి శ్రీనివాసరావు, కొప్పుల నారాయణమూర్తి, గొర్రె సూర్యనారాయణ పాల్గొన్నారు.



గ్రామీణ కృషి అనుభవం ఎంతో అవసరం

- సీనియర్ సైంటిస్ట్ లవకుమార్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

వ్యవసాయ డిగ్రీలో గ్రామీణ కృషి అనుభవం ఎంతో అవసరమని సీనియర్ సైంటిస్ట్ బి.లవకుమార్ అన్నారు.బుధవారం మండలపరిధిలోని దుపహాడ్ గ్రామంలో విద్యార్థినులు గ్రామస్తులతో సంభాషించి వారి సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిష్కరించడానికి గ్రామపటం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వెన్ చిత్రాలు, పై చార్ట్‌ల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు, శాస్త్రవేత్తలు డి నరేష్, ఏ కిరణ్, సిహెచ్ నరేష్, డి ఆదర్శ్, ఎ నరేష్, విద్యార్థినిలు నిహారిక, శిల్ప, పల్లవి, ప్రమీల, మేరిఅర్చన, ట్వింకిల్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

9న మహాధర్నాను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు అర్హత కలిగిన కార్మికులందరికీ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న హైదరాబాద్ ఇంద్ర పార్క్‌లో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూమండల కన్వీనం యాతాకుల వెంకన్న్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఆటో, ట్రాక్టర్ కార్మికులు ఇండ్లు లేక కుటుంబాల ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద జరిగే ధర్నాలు కార్మికులు పాల్గొనాలని కోరారు.

అరుదైన మోచేయి కీలు శస్త్రచికిత్స విజయవంతం

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రంలో అరుదైన శస్త్ర చికిత్స చేయగా విజయవంతం అయ్యింది. కాలు, చెయ్యి విరిగితే ఆపరేషన్ చేస్తారని తెలుసు.అలాగే మోకాలు చిప్ప మార్పిడి, తొంటి మార్పిడి గురించి వింటున్నాం.కానీ మోచేయి కీలు మార్పిడి మొదటిసారిగా వింటున్నాం. విజ్ఞాన పరంగా రోజు రోజుకి అభివృద్ధి చెందుతున్న తరుణంలో అత్యాధునిక పరికరాలతో అతి తక్కువ ఖర్చుతో పేదల కోసం అరుదైన ఆపరేషన్ చేసి విజయం సాధించారు. పేదలు కోసం ఇటువంటి సౌకర్యాలు పట్టణంలో అందుబాటులో ఉంటాయని అసలు ఆపరేషన్ చేస్తారని కూడా తెలియని రోజుల్లో పేదలు సేవలను వాడుకొని ఎంతో డబ్బును, సమయాన్ని ఆదా చేసుకుంటున్నారు. వివరాల ప్రకారం నూతనకల్ మండలం తాళ్ల సింగారం పరిధిలోని సోమ్లా తండా కు చెందిన మూడు అంజమ్మ గత సంవత్సరం క్రితం గేదెకు మేత వేస్తుండగా దాడి చేయగా కింద పడడంతో ఎడమ మోచేయి కీలు విరిగింది.అప్పటి నుండి ఆమె చేయి తటస్థంగా ఉండటంతో సంవత్సర కాలంగా బాధపడుతూ ఉంది. పేటలో ఓ ప్రైవేటు ఆసుపత్రికి చేరగా ఆపరేషన్ చేశారు .కానీ అంతగా విజయవంతం కాకపోవడంతో ఆమె నరక యాతన పడుతున్న క్రమంలో బంధు, మిత్రుల సలహాతో జిల్లా కేంద్రం లోని గణేష్ ఆసుపత్రికి చేరింది.వెంటనే హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ ఎం రవీందర్,మత్తు డాక్టర్ నాగేందర్ సహాయంతో అంజమ్మ చేతికి మోచేయి కీలు మార్పిడి కోసం ఇంప్లాంట్ ను వేసి ఆపరేషన్ చేశారు. సుమారు ఐదు లక్షలు విలువచేసే ఆపరేషన్ ను అతి తక్కువ ఖర్చులతో అత్యాధునిక పరికరాలతో ఆపరేషన్ చేయగా విజయవంతం అయిందని డాక్టర్ రవీందర్ బుధవారం విలేకరులకు తెలిపారు. కేవలం పది రోజుల్లోనే మామూలు చేయి వలె పని చేయడంతో తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇటువంటి ఆపరేషన్ అవసరం ఐన పేద వారికి ముందు కూడా తక్కువ ఖర్చుతో తన సేవలను అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా అంజమ్మ బంధువులు డాక్టర్ రవీందర్‌ను అభినందించి ధన్యవాదములు తెలిపారు.

పోలీసు సిబ్బందికి స్వయంగా భోజనాలు వడ్డించిన ఎస్పీ

నవతెలంగాణ-చివ్వెంల



ఈనెల 5 వ తేది నుండి మొదలైన దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతరకు గతంలో కంటే ఎక్కువగా వివిధ ప్రాంతాల నుండి ప్రజలు లక్షల సంఖ్యలో పాల్గొన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి చర్యలు చేపట్టింది. బందోబస్తు, రక్షణ, ట్రాఫిక్ నియంత్రణ పకడ్బందీగా చేశారు.దొంగతనాలు జరగకుండా మఫ్టీలో పోలీసులను నియమించారు.విజయవాడ జాతీయ రహదారి పై ట్రాఫిక్ నియంత్రణ సమర్థవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాలుగు రోజుల నుండి అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి బుధవారం ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ స్వయంగా భోజనాలు వడ్డించారు ఎటువంటి సమస్యలు రాకుండా విజయవంతంగా జాతర నిర్వహణలో సహకరించిన పోలీసులకు జిల్లా పోలీసు బాస్ స్వయంగా భోజనం వడ్డించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు నాగభూషణం, వెంకటేశ్వర్ రెడ్డి, సుధాకర్ పివిసి యాజమాన్యం, సిఐ సోమనారాయణ సింగ్, ఎస్సై విష్ణుమూర్తి సిబ్బంది పాల్గొన్నారు

బ్రూసెల్లొసిస్ వ్యాధి నిరోధానికి లేగదూడలకు టీకాలు



నవతెలంగాణ-గరిడేపల్లి

పశువుల్లో బ్రూసెల్లొసిస్ వ్యాధి సోకకుండా మండల పశు వైద్యాధికారి డాక్టర్ నాగేంద్ర పశువులకు టీకాలు వేసే ప్రక్రియను ప్రారంభించారు.బుధవారం గానుగబండ గ్రామంలోని లేగ దూడలకు ఉచితంగా బ్రూసెల్లొసిస్ వ్యాధి నిరోధక టీకాలను వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నుంచి ఎనిమిది నెలల వయస్సు ఉన్న ఆడ లేగ దూడలకు బ్రూసెల్లొసిస్ వ్యాధి సోకే అవకాశం ఉందన్నారు.ఈ వ్యాధి పశువులలో అనారోగ్యాన్ని కల్గించడమే కాకుండా మనుషులకు కూడ వ్యాపించే అవకాశం ఉందన్నారు.ఈ వ్యాధిని నివారించేందుకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు.కార్యక్రమంలో 41 దూడలకు టీకాలు వేశామన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది శేఖర్, గోపి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రేపు హైదరాబాద్‌లో ధర్నా

నవతెలంగాణ-కోదాదరూరల్

వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రేపు హైదరాబాదులో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.బుధవారం పట్టణం లోని సీఐటీయూ కార్యాలయంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటిత,అసంఘటితరంగంలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం అన్ని రంగాల కార్మికులు రేపు హైదరాబాద్‌కు తరలిరావాలని కోరారు.సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను ఉధృతం చేయాలని కోరారు.రాష్ట్రంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ నిరంతరం కార్మిక ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు.ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక ఉద్యమాలు నిర్వహించి ప్రజాసమస్యల పరిష్కారం కోసం పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు, వట్టెపు సైదులు, బి.స్వరాజ్యం, మల్లెల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి

నవతెలంగాణ-మఠంపల్లి

అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం మఠంపల్లిలో చోటుచేసుకుంది.ఎస్సై ఇరుగు రవి తెలిపినవిరాల ప్రకారం...ఆంధ్రప్రదేశ్‌లోని దాచేపల్లి మండలం,సారంపల్లిఅగ్రహారం చెందిన గల్లా నతనియేల్ (26)ఈనెల6న ఇంటినుండి వెళ్లిపోయాడని, మఠంపల్లిలో పంజాబీదాబా దగ్గర తప్పిపోయాడని ఈనెల7న పోలీసు స్టేషన్ లోదరఖాస్తు ఇచ్చారు.ఇచ్చిన 24 గంటలు గడవకముందే అదేపంజాబీదాబా వెనకాల ఉన్న మురికుంటలో శవమై బుధవారం కనిపించడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. ఎవరైనా హత్య చేశారా? అనే విషయం తేల్చాల్సి ఉంది.మృతుని తండ్రి ప్రసాదరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి



గురువారం 09 ఫిబ్రవరి 2023

పేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

• డీసీసీబీచైర్మెన్ మహేందర్‌రెడ్డి



నవతెలంగాణ-గుండాల

పేద ప్రజలకు ఆపద సమయంలో ఆదుకుంటున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని టెస్కాబ్ వైస్ చైర్మెన్, డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట గొంగిడి నివాసంలో గుండాల మండలం తుర్కల శాపురం గ్రామానికి చెందిన జక్కుల రవి కుమార్ హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స నిమిత్తం రూ.50వేల ఎల్ఓసి చెక్కును ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి పేదలకు వరం

నవతెలంగాణ-బొమ్మలరామారం

కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు నిరుపేదలకు వరం అని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని హాజీపూర్, ప్యారారం, రామలింగంపల్లి, బండకాడిపల్లి, గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు పెండ్లిండ్లు భారం కావద్దని సీఎం కేసీఆర్ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయ గ్రామాల సర్పంచులు రవీందర్ రెడ్డి, యంజాల కళ, బూడిద శంకర్, ఎంపీటీసీ హేమంత్ రెడ్డి, నరసింహులు, నాయకులు గొడుగు చంద్రమౌళి ,రామస్వామి, బాలారెడ్డి ,నాగరాజు, మంగారెడ్డి పెద్దిరెడ్డి మల్లారెడ్డి ,కర్ణాకర్ రెడ్డి, రవీ, తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ -ఆలేరు రూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో రావుల సోమచంద్‌కు రూ.47,500 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బుధవారం గ్రామ వార్డు సభ్యులు గుర్రాల బాలరాజు, తోడేటి నరేందర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రాల మహేందర్, నాయకులు దాసరి ఆంజనేయులు, బత్తేపు రాజు, గుర్రాల అజయ్, డేగల శ్రీకాంత్ , ఉపేందర్ ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

పురపాలక సంఘంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటుకు, నిధులు కేటాయించి నిర్మాణ పనులు చేపట్టాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఆదర్శనగర్ లో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు పట్టణంలోని ఆదర్శనగర్ లో ,అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ నిర్మాణం చేయాలని కోరారు. కొత్తగా నిర్మాణం అవుతున్న ఇండ్లకు మురుగు కాలువ వ్యవస్థ లేకపోవడం కారణంగా, పక్కన ఉన్న ప్లాట్ లలో కి మురుగునీరు వదులుతున్నారన్నారు. ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశం పొంచి ఉందన్నారు. పట్టణంలో ఎంతోమంది పేదలు అద్దె ఇళ్లలో నివసిస్తున్నారని, వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరారు. పట్టణంలోని మహాలక్ష్మి రైస్ మిల్, సుభాష్ నగర్ ,ఆదర్శ నగర్ లోని వార్డులలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మోరిగాడి రమేష్, డివైఎఫ్ఐ నాయకులు చెన్న రాజేష్,ఎస్ఎఫ్ఐ నాయకులు కాసుల నరేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



పాడి రైతులకు ప్రోత్సాహం అందించాలని వినతి

నవతెలంగాణ- ఆలేరు టౌన్

పాడి రైతులకు ప్రోత్సాహకం, అందిస్తామన్న ప్రభుత్వ హామీని అమలు చేయాలని కోరుతూ పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను హైదరాబాదులోని మంత్రి కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వ విప్పు ,ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డితో కలిసి నార్ముల్ మదర్ డెయిరి చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. పాడి రైతులకు వచ్చే 4. రూ. ల ప్రభుత్వ పాల ప్రోత్సాహకం రూ.4 కోట్లు60 లక్షల , గతంలో మిస్టేక్ ఉన్న పాడి రైతుల ప్రోత్సాహకం కోటి రూ.83 లక్షల టోకెన్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులు త్వరత్వగతిన అందేలా చూడాలని కోరారు. మంత్రి దానికి సానుకూలంగా స్పందించి త్వరలో నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.



ఉచిత పశు వైద్య శిబిరం

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

మండలంలోని ఖైతాపురం గ్రామంలో దివిస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ గ్రామంలోని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యాదయ్య మాట్లాడుతూ దివిస్ పరిశ్రమ యాజమాన్యం వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రైతులు పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివిస్ ప్రతినిధులు వల్లూరి వెంకట రాజు, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాతాళ్లగూడెంలో కంటి వెలుగు కార్యక్రమం

నవ తెలంగాణ -వలిగొండ రూరల్



మండలంలోని నాతాళ్లగూడెం గ్రామంలో బుధవారం రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంను సర్పంచ్ ఉలిపే మల్లేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తులు కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొట్టోళ్ళ పార్వతమ్మ,ఎంపీటీసీ మోటే నర్సింహ్మ,వార్డుసభ్యులు,కో-ఆప్షన్ సభ్యులు,పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం-వర్కట్ పల్లి వైద్య సిబ్బంది,క్యాంప్ ఇంచార్జి డి. స్వామి,క్యాంప్ మెడికల్ ఆఫీసర్ సి.హెచ్ ఉదయ్ కిరణ్,క్యాంప్ సూపర్ వైజర్స్, జి. సత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయం



• కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ప్రజాహిత కార్యక్రమాలలో అనేక రూపాల ద్వారా దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మండలములోని బస్వాపూర్ గ్రామం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో పక్క గ్రామాల నుండి వచ్చి చదువుతున్న ఏడుగురు విద్యార్థినులకు అట్లాంటా లోని ప్రవాస భారతీయుడు వలిగొండ మండలం జంగారెడ్డిపల్లి గ్రామవాసి బుస్సా నాగరాజు మిత్రబృందం బుధవారం కలెక్టరేటులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా సైకిళ్లను పంపిణీచేశారు. . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి వచ్చి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సైకిళ్లు బహుకరించిన వారి దాతృత్వం మరువలేనిదని, వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. సైకిల్ తొక్కడం ద్వారా శారీరక, మానసిక అభివృద్ధి కలుగుతుందని, తద్వారా చురుకుదనం పెరుగుతుందని అంటూ తనకు కూడా సైకిల్ తొక్కడం అంటే ఎంతో ఇష్టమని విద్యార్థినులతో తన బాల్య స్మృతులు పంచుకున్నారు. పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరుకావాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణరెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి ఆండాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశి కుమార్, బుస్సా రమేష్, వెంకటేశ్వర్లు, అంజని కుమార్, జమ్మయ్య పాల్గొన్నారు.

ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం 9న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

• ప్రజా సంఘాల పోరాట కమిటీ పిలుపు

భువనగిరి: అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రజా సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు,ఇండ్ల స్థలాల కోసం ఈ నెల 9వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర నిర్వహిస్తున్న మహాధర్నాలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలందరు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం,ఐద్వా జిల్లా కార్యదర్శులు కొండమడుగు నర్సింహ, కొమటిరెడ్డి చంద్రారెడ్డి,మాటూరి బాలరాజ్, బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు. బుధవారం సుందరయ్య భవన్ భువనగిరిలో జరిగిన ప్రజా సంఘాల జిల్లా కార్యదర్శుల సమావేశంలో వారు మాట్లాడుతూ వేలాది మంది పేదలు ఇండ్లల్లు స్థలాలు కావాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్నారని వారందరికీ అక్కడే ఇంటి స్థలాల పట్టా ఇవ్వాలని, గతంలో కేటాయించినా ఇండ్ల స్థలాలు ఉన్నవారికి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం లక్షలాది మంది దరఖాస్తు పెట్టుకున్నా ఇంతవరకు కేటాయించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి అయిన ప్రాంతాల్లో అర్హులైన పేదలందరికీ తక్షణం కేటాయింపులు చేయాలని, అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశంలోనే ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు, అర్హులైన పేదలందరికీ 120 గజాల ఇంటి స్థలం , నిర్మాణానికి 5 లక్షలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి సందెల రాజేష్, కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి గొలగాని జయరాములు, ఆవాజ్ జిల్లా కార్యదర్శి మీరుకాజా హలీ, గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ ధరావతు రమేష్ నాయక్ పాల్గొన్నారు.

సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టకపోతే తెల్లక అంకులు వస్తాయి

• ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్ కుమార్

నవతెలంగాణ -రామన్నపేట



ఎండాకాలం వరి పంటల సాగులో వాతావరణంలో ఏర్పడిన మార్పులతోపాటు చిరు పట్ట దశలో కాండం తొలిచుపురుగు అధికంగా కనిపిస్తుందని దీనిపై సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన తెల్ల కంకులు ఏర్పడి, తాలు గింజలు ఏర్పడతాయని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత బి.అనిల్‌కుమార్ శాస్త్రవేత్త బి. మధు శేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మాపురం, శోభనాద్రిపురం, కొమ్మాయిగూడెం గ్రామాలలోని వరి చేలను స్థానిక మండల వ్యవసాయాధికారి బి. యుదగిరి రావు తో కలసి పరిశీలించారు. రైతును అడిగిన పలు సమస్యలకు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ చాలా వరి పంటచెల్లల్లో కాండంతో రుచి పురుగు కనిపించిందని రైతులు సత్వరమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వారు సూచించారు. కాండం తొలుచు పురుగు నివారణకు ఎకరానికి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ - 400 గ్రాములు లేదా క్లోరానాత్రి నిలిప్రోల్ - 60 ఎం ఎల్ పిచికారి చేయాలన్నారు. చిరు పొట్ట దశలో ఉన్న వరిపైరుకు 5 సెంటీమీటర్ల వరకు నీటిని పొలంలో ఉంచాలన్నారు. ఈనే దశలో ఉన్న వరి పొలములో అడపదడపా నీటిని తీసివేసి ఎండనివ్వాలన్నారు. తద్వారా దోమపోటు మరియు సల్ఫాయిడ్ ఇంజురీస్‌ను నివారించవచ్చన్నారు. చిరుపొట్ట దశలో ఉన్న వారిలో ఎకరానికి 50 కిలోల యూరియా తో పాటు 15 కిలోల పొటాష్ ఎరువులను వెయ్యాలన్నారు. కొన్ని గ్రామాల్లోని రైతులు వరి పంట పొలాలలో డీజిల్ ను వినియోగిస్తున్నారని, డీజిల్ పంట పొలాల్లో చల్లడం వల్ల హానికరంగా మారుతుందని వారు తెలిపారు. వరిలో ఉన్న పలు మిత్రపురుగులు, వానపాములు, పలు ఉపయోగకరమైన సూక్ష్మజీవులు చనిపోవడం జరుగుతుందన్నారు. నేలపై తెట్టలాగ ఏర్పడటం వల్ల వరి మొక్కలకు హాని కలుగుతుందన్నారు. చౌడు మరియు లోతట్టు ప్రాంతాల్లో సాగుచేస్తున్న వరిలో మొక్కలు చనిపోవడం వల్ల మొక్కల సంఖ్య పలుచగా ఉందన్నారు. ఈ పరిస్థితి నుండి వరిని కాపాడుకోవడానికి వానాకాలంలో జీలుగ లేదా జనుము వేసి కలియదున్నాలన్నారు. వీలయినంతవరకు సేంద్రియ ఎరువులైన మాగీన పశువుల పెంట, కోళ్ళ ఎరువు, వర్మికంపోస్టు వేయాలన్నారు. ప్రతి 3 పంటల కొకసారి ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ ను, మిగతా అడుగు మందులలో కలపకుండా దుక్కిలో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకటేష్, కిరణ్, వెంకన్న పాల్గొన్నారు.

కేటాయించిన భూమి పంచాయతీ ఆధీనంలోనే ఉంది

• సర్పంచ్,పాలకవర్గ సభ్యులు

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



రాచకొండలో ఓసియన్ ప్రెస్టేజ్ యజమానులు లేఅవుట్ చేసిన సందర్భంగా గ్రామ పంచాయతీకి కేటాయించిన 10 శాతం భూమి పంచాయతీ ఆధీనంలోనే ఉందని సర్పంచ్ ఒగ్గు గణేష్ పాలకవర్గ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కొన్ని వార్త పత్రికల్లో ప్రచురితమౌతున్న వార్త కథనాలకు స్పందించిన గ్రామపంచాయతీ పాలకవర్గం ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. రాచకొండలోని 84 సర్వే నెంబర్ లో ఓషన్ ప్రెస్టేజ్ వారు చేసిన బి2 బ్లాక్ లో చేసిన లేఅవుట్‌లో నిబంధనలకు అనుగుణంగా ఎకరాలు 15.19 గుంటల భూమి గ్రామపంచాయతీకి ఇచ్చారన్నారు.ఈ భూమి ఎట్లాంటి దుర్వినియోగానికి పాల్పడకుండా గ్రామపంచాయతీ ఆధీనంలోనే ఉందని పేర్కొన్నారు. పక్కనున్న వారి సరిహద్దుల వివాదాల కారణంగా వాటర్ బాడీస్,సీలింగ్ భూమి సరిహద్దులు నిర్ణయించే ప్రక్రియ లో భాగంగా బి2 బ్లాక్ ఓషన్ ప్రెస్టేజ్ లేఔట్ ప్లాట్ ఓనర్స్ వారికీ సంభందించిన ఎకరాలు 154 .30 భూమిని డీఐ సర్వేయర్, చౌటుప్పల్ మండల సర్వేయర్, నారాయణపురం రెవిన్యూ అధికారి చౌటుప్పల్ ఆర్డీఓ ఆదేశాలతో సర్వే చేయించుకొని వారి భూమికి సంబంధించిన మొత్తానికి ఆమోదం పొందిన సర్వే డ్రాయింగ్‌ను పొందిఉన్నట్టు తెలిపారు. ఆ సర్వే డ్రాయింగ్ ప్రకారం లేఅవుట్ లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయన్నారు.ఆ మార్పులకు అనుగుణంగా గ్రామపంచాయతీకి చెందిన 10 శాతం భూమిలో మార్పులు జరిగాయని పేర్కొన్నారు. అప్పటి రాచకొండ గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం నెం: 3 ప్రకారం 2007 జూన్ 12న ఇచ్చిన తీర్మానాన్ని సవరిస్తూ 2022 ఏప్రిల్ 6న,2023 జనవరి 16న మరో రెండు తీర్మానాలు ఇస్తూ బి2 బ్లాక్ లో ఓషన్ ప్రెస్టేజ్ లేఔట్ వారికీ లేఅవుట్ కు అనుమతి ఇచ్చినట్టు తెలిపారు. అప్పటి నల్గొండ జిల్లాకు చెందిన రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్,నారాయణపురం మండల రెవిన్యూ ఆఫీసర్ ఆమోదంతో ప్రెస్టేజ్ ఎవెన్యూస్ లిమిటెడ్ వారికీ సంభందించిన బి2 బ్లాక్ లో 154 .30 ఎకరాల వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మారుస్తూ అన్ని అనుమతులను పొంది వివిధ సైజుల్లో ప్లాట్స్ చేశారన్నారు.ఓషన్ ప్రెస్టేజ్ లేఔట్ ప్లాట్లలయజమానులు ఇతర బ్లాకులకు సంభందించిన ప్లాట్ ఓనర్స్‌తో కలసి రాచకొండ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అనే సొసైటీని, తెలంగాణ ప్రభుత్వం తో రిజిస్ట్రేషన్ నెంబర్: 348 /2015 గా నమోదు చేసుకున్నట్టు పేర్కొన్నారు. యున్నారు. ఈ సొసైటీ ఓషన్ ప్రెస్టేజ్ లేఅవుట్ ప్లాట్స్ అభివృద్ధి కోసం పని చేస్తున్నారని పేర్కొన్నారు. పొరుగున ఉన్న భూస్వాములు అందరు పరస్పర అంగీకారంతో తమ సరిహద్దులను సరిచేసుకున్నట్టు తెలిపారు. ప్రభుత్వము ద్వారా గ్రామస్థులకు పంపిణి చేసిన భూమికి సరిహద్దులు నిర్ణయించినట్టు పేర్కొన్నారు. ప్రెస్టేజ్ ఎవెన్యూస్ లిమిటెడ్ ప్రమోటర్లు గతంలో పొందిన అనుమతుల ప్రకారం, గ్రామపంచాయతీ కి బి2 బ్లాక్ తరఫున అప్పగించాల్సిన 10శాతం భూమిని గ్రామ పంచాయతీ పేరుమీద రిజిస్ట్రేషన్ చేయలేదు. ప్రస్తుతం ప్రమోటర్లు అందుబాటులోలేరని పేర్కొన్నారు.ఇప్పుడు రాచకొండ ప్రెస్టేజ్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు బి2 బ్లాక్ ఓషన్ ప్రెస్టేజ్ లేఔట్ కు సంభందించిన ప్లాట్ ఓనర్స్ రాచకొండ గ్రామపంచాయతీకి అప్పగించ వలిసిన 10శాతం భూమిని స్వచ్ఛందంగా 15.19 ఎకరాల భూమి కి సరిహద్దులు నిర్ణయించి గ్రామపంచాయతీకి అప్పగించారని పేర్కొన్నారు. అదేవిధంగా బి వన్ బ్లాక్ లో ఓసియన్ ప్రెస్టేజ్ లేఅవుట్ ప్లాట్ యజమానుల కు సంబంధించిన 199 ఎకరాల భూమిని మండల రెవెన్యూ అధికారి ద్వారా ప్రభుత్వ సర్వేయర్ తో సర్వే చేయించుకున్నారని పేర్కొన్నారు. సర్వే డ్రాయింగ్ లో జరిగిన స్వల్ప మార్పుల కనుగుణంగా గ్రామపంచాయతీకి ఇవ్వాల్సిన 10 శాతం భూమిలో మార్పులు జరిగాయని పేర్కొన్నారు. పై తీర్మానాల ప్రకారం డి వన్ బ్లాక్ లో 199 ఎకరాలు ప్లాట్లు చేశారని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఇవ్వాల్సిన 10 శాతం భూమిని స్వచ్ఛందంగా 19.36 ఎకరాల భూమిని సరిహద్దులు నిర్వహించి గ్రామపంచాయతీకి అప్పగించడానికి సిద్ధంగా ఉన్నారని, అధికారుల సైతం ఆ పనిలోనే ఉన్నారని పేర్కొన్నారు. ఇందులో ఎవరు అనుమానాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.

ఎస్ఎఫ్ఐ నాయకుల అరెస్టు

నవతెలంగాణ- వలిగొండ



రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల కేంద్రంలో బుధవారం ఆందోళన కార్యక్రమం చేసే సందర్భంలో స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో అక్రమ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూరాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి నిధులు కేటాయించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు . పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల సహాయకార్యదర్శి పోలేపాక విష్ణు,గుగ్గిల భారత్,ఉపేందర్,ఇమ్మానిల్ చింటూ,చంటి సాయి తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

• ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి

నవతెలంగాణ - భువనగిరి

గ్రామాలభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధశారం భువనగిరి మండలంలోని చీమల కొండూరు గ్రామంలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ హెచ్ఎండీఏ నిధులు 15 లక్షల తో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఎస్డీఎఫ్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే గ్రామాలలో మౌలిక వసతులు మెరుగుపడ్డాయన్నారు. గతంలో పరిపాలించిన ప్రభుత్వాలు గ్రామాలభివృద్ధికి ఇన్ని లక్షల రూపాయలు కేటాయించలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలు పరుస్తున్న పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

జూనియర్ కళాశాలలో పనులు పరిశీలన

పట్టణంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో గ్రౌండ్ లెవెలింగ్ పనులను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పరిశీలించి అధికారులకు సలహాలు సూచనలు చేశారు.పనులు వేగవంతం చేయాలన్నారు. అనంతరం వినాయక చౌరస్తా వద్దా (బస్టాండ్ వెళ్లే దారిలో) సీసీ రోడ్డు పనులను పరిశీలించారు.ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా నాణ్యమైన పనులు చేయాలన్నారు.

తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదు



• టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య

నవతెలంగాణ-గుండాల

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రానికి,ప్రజలకి ఒరిగిందేమి లేదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. మూడవరోజు మాసాన్ పల్లి,సీతారాంపురం, కొమ్మాయిపల్లి,వెల్మజాల గ్రామాల ప్రజలు కోలాటం, డప్పు చప్పుల్లతో హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్ళు ,,నిధులు, నియామకాలంటూ గద్దెనెక్కిన కెసిఆర్ ఫామ్ హౌస్‌లో ఉంటూ రాష్ట్ర ప్రజలను విస్మరించారన్నారు.ఎన్నికలు వచ్చినప్పుడు గొల్ల కురుమలకు గొర్ల యూనిట్లు, దళితులకు దళిత బంధు గుర్తుకు వస్తాయని ఓట్లు వేయించుకొన్న తర్వాత మొహం చాటేస్తాడని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతు సబ్బండ వర్గాలను ఏకం చేయడానికి కాంగ్రెస్ పార్టీ జోడోయాత్ర ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు అండెం సంజీవరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్,పీఏసీఎస్ చైర్మెన్ లింగాల భిక్షం గౌడ్,వైస్ చైర్మన్ పురుగుల యాదలక్ష్మి, మాసాన్ పల్లి సర్పంచ్ ఏలూరి రాం రెడ్డి,ఎంపీటీసీలు కేమిడి అనిత రవికుమార్,సంగి అలివేలు వెంకటాద్రి,కొర్న నరేష్,సింగిల్ విండో డైరెక్టర్లు పాలడుగు ఐలయ్య,పొన్నగాని అంజయ్య నాయకులు చుంచు యాదగిరి,పొన్నగాని నారాయణ,జోగు శ్రీశైలం,కాలి వెంకన్న,మంద రాములు,భాస్కర్,శీను తదితరులు పాల్గొన్నారు.



పేదలకు ఇండ్లు ,ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

పేదలకు ఇంట్లో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇంటి జాగాలు ఉన్నవారికి నిర్మాణాలకు రూ.5.లక్షలు ఇవ్వాలన్నారు. ఎన్నికలముందు పేదలు,నిరుద్యోగులు,వ్యవసాయ కార్మి కులకు, రైతులకు,దళిత గిరిజనులకు ఇచ్చినహామీలు అమలు చేయాలన్నారు. నిత్యవరవస్తువుల,గ్యాసు, పెట్రోలు, డీసిల్ ధరలు తగ్గించాలన్నారు. 57 ఏండ్లు నిండిన వాల్లకు వృద్దాప్యపెన్షన్ ఇ వ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో.సీపీఐ (ఎం)జిల్లా కమిటిసభ్యులు గుంటోజు శ్రీనివాస్చారి,మండల కార్యదర్శి దొడ యాదిరెడ్డి,సీనియర్ నాయకులు తుమ్మల నర్సి రెడ్డి, మండలకమిటీ సభ్యులు చింత కాయల నర్సిహ్మా, కర్తాల భిక్షం,పిట్ట రాములు,జనిగల నర్సింహా,సురి కృష్ణమూర్తి, కార్య దర్శిలు దవుల జంగయ్య, సూర్వి కిరణ్,గంగ దేవి బిక్షపతి,కుక్కల అంజయ్య,కేసిరెడ్డి యాదవరెడ్డి,సిరగొని మారయ్య,బద్దుల వెంకటేష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -మోటకొండూర్

మండల కేంద్రానికి చెందిన భూమండ్ల ఇస్తారి ఇటీవల మృతి చెందాడు. మోటకొండూర్ పాల ఉత్పత్తిదారుల సహాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మృతిని కుటుంబ సభ్యులకు పాల సంఘం చైర్మెన్ కొల్లూరి మల్లేష్ మిత్ర ఆధ్వర్యంలో 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బొబ్బలి నారాయణరెడ్డి బొట్ల పరశురాములు నల్ల జాంగిర్ మల్ల గణేష్ ఎత్తిరి అంజయ్య వంగపల్లి రామ్ నర్సయ్య సంగురాంరెడ్డి పాల్గొన్నారు.

అధికలాభాన్ని ఆర్జించే పంటలతో రైతురాజు కావాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అధిక లాభాన్ని ఆర్జించే పంటలతో రైతు రాజు కావాలని జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. మండల పరిధిలోని అనంతారం గ్రామంలో పతంజలి ఫుడ్స్ ఉద్యానవన శాఖ వారి సహకారంతో ఏర్పాటు చేసిన రైతు అవగాహనా సదస్సులో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి ఆమె మాట్లాడుతూ వరికి ప్రత్యామ్నాయ పంటలలో ఒకటైన ఆయిల్ ఫాం సాగుపై రైతులు దృష్టి సారించాలని, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిఆర్ఎస్ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు పొదిల నాగార్జున, ఉద్యాన వన శాఖ అధికారి కన్న జగన్, రవీందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, సైదిరెడ్డి, శ్రీనివాస్, లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయాలి

మునగాల : రైతులకు రుణ మాఫీ ఏకకాలంలో అ మలు చేయాలని రైతు సంఘంమండల అధ్యక్షులు కార్యదర్శులు చందా చంద్రయ్య, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2018 ఎన్ని కల్లో రైతులకు ఇచ్చిన రు ణమాఫీ హామీలను అమలు చేయాల ని కోరారు.రుణమాఫీ నిధులు పెంచాలని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సీతారామచంద్రస్వామి దేవాలయంలో చోరీ

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలంలోని రామలక్ష్మపురం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నందు గుర్తు తెలియని వ్యక్తులు దేవాలయం తలుపులు పగలగొట్టి దొంగతనం చేసిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నందు గుడిలోని బీరువా సైతం పగలగొట్టి అందులో కొంతమేర డబ్బులు తీసుకెళ్లారు.దేవాలయ చైర్మెన్ కొండపల్లి వెంకట శేషగిరిరావు ఇట్లాంటివి పునరావృతం కాకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసెందుకు త్వరలో దేవాలయం కమిటీ ఆధ్వర్యంలోప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.గతంలో కూడా ఇదే విధంగా గుర్తుతెలియని వ్యక్తులు దేవాలయం హుండీ పగలగొట్టి డబ్బులు ఎత్తుకెళ్లారని గుర్తు చేశారు.

ఇంటిపన్నులు సకాలంలో చెల్లించాలి

చివ్వేంల :ఇంటి యజమాని తమ ఇంటి పన్ను సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎంపీఓ గోపి గ్రామస్తులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని పిల్లల జగ్గు తండాలో ఇంటి పన్ను వసూళ్ల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులకు అవ గాహన కల్పించి 100శాతం పన్ను వసూలు దిశగా పని చేయాలని సూచించారు.ఈ గ్రామంలో 71శాతం పన్ను వసూలు దాదాపు పూర్తయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ పంచాయతీ కార్యదర్శి గౌతమి, తండా ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలు నడిపిన మైనర్లకు జరిమానా

నవతెలంగాణ-దేవరకొండ

ద్విచక్ర వాహనాలు నడిపిన 34 మంది మైనర్లకు మోటారు వాహనాల నిబంధనల చట్ట ప్రకారం జరిమానా వేసినట్లు దేవరకొండ సీఐ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దేవరకొండ పట్టణంలో వాహనాలు నడుపుతున్న 34 మంది మైనర్లను గుర్తించి వారి తల్లిదండ్రులు, సంరక్షకులను పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. మైనర్లకు వాహనము ఇవ్వకూడదని సూచించారు.

సాగర్‌డ్యామ్‌ను సందర్శించిన కేఆర్ ఎంబీ బోర్డు సభ్యుల బృందం

నాగార్జునసాగర్ :నాగార్జునసాగర్ జలాశయాన్ని కృష్ణానదీ యాజమాన్య బోర్డు సభ్యులు బుధవారం సందర్శించారు. తెలుగు రాష్ట్రాల నీటి కేటాయింపు విషయంలో విభేదాలు తెరపైకి వస్తున్న నేపథ్యంలో కేఆర్ఎంబీ సభ్యులు అజయ్ కుమార్ గుప్త నేతృత్వంలోని బృందం పర్యాటన ప్రాధాన్యతను సంతరించుకుంది. రెండు రోజుల పర్యటనలో భాగంగా కృష్ణానది యాజమాన్య బోర్డు సభ్యుల బృందం మొదటగా నాగార్జునసాగర్ డ్యామ్‌ను సందర్శించి డ్యామ్ క్రష్ట్ గేట్లు, స్పిల్వే, గ్యాలరీ, కంట్రోల్ రూమ్, జలవిద్యుత్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. అనంతరం కుడికాల్వ, ఎడమ కాల్వను సందర్శించి వాటి పని తీరును స్థానిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డ్యామ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామోత్సవం

నార్కట్‌పల్లి :శ్రీవారిజాల వేణుగోపాలస్వామి గోపాలయపల్లి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం మండల పరిధిలోని గోపాలయపల్లి గ్రామంలో స్వామివారిని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ గోసుల భద్రాచలం, ఉప సర్పంచ్ యాట సైదులు, ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, అర్చకులు మత్స్యగిరి,గ్రామస్తులు ఆంజనేయులు, ఆల్లె పరమేష్, ధార యాదయ్య పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల పాదయాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 12న జనగాం జిల్లా పాలకుర్తిలో ప్రారంభమయ్యే పాదయాత్రను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని అన్నారం గ్రామంలో పాదయాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చిందని ఈ లేబర్ కోడ్ వల్ల గ్రామపంచాయతీ సిబ్బందికి కార్మిక చట్టాలు వర్తింపకుండా కుట్ర పన్నిందని విమర్శించారు. ఎంతో కాలం నుండి కనీస వేతనం 26 వేల రూ.గా నిర్ణయించాలని కార్మిక సంఘాలు పోరాడుతుంటే మోడీ ప్రభుత్వం రోజుకు 178 రూపాయలు మాత్రమే నెలకు 4628 రూపాయలు సౌకర్యం మాత్రమే కనీస వేతనం నిర్ణయించిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు రణపంగ వెంకన్న, నకరికంటి నరసయ్య, గరిన నాగరాజు,



కొండేటి సైదులు, సత్యం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

21వ శతాబ్దంలో కూడా దళిత వర్గాలపై అగ్రకులాల ఆధిపత్యం

- గుడి ముందు ఎస్సీ, బీసీ వర్గాల ధర్నా

నవతెలంగాణ-మాదుగులపల్లి

మండల పరిధిలోని మాచనపల్లి గ్రామంలో బుధవారం రామాలయ నిర్మాణం కోసం ఆరుగురు పూజారుల చేతుల మీదుగా చేపట్టిన యజ్ఞం పూజా కార్యక్రమంలో ముదిరాజ్, ఎస్సీలకు సంబంధించిన దళిత వర్గాల వారిని గ్రామంలో ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు గుడిలో జరిగే యజ్ఞ కార్యక్రమానికి దళితులను అనుమతించకపోవడంతో గందరగోళం నెలకొంది. వెంటనే ఎస్సీలు, బీసీలు దాదాపు యనబై కుటుంబాలు అక్కడే గుడి ముందు ధర్నా నిర్వహించారు. ఇరు వర్గాలు ధర్నాకు దిగడంతో గ్రామంలో గందరగోలం నెలకొంది. పూర్వం నుంచి ఉన్న చెన్నకేశవ గుడిని తీసివేసి కొత్తగా నిర్మిస్తున్న రామాలయ గుడి నిర్మాణం కోసం గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రిన్సిపల్ గోలి దశరథరెడ్డి పదిలక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. అంతేకాకుండా దేవాదాయశాఖ నుండి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి నలబై లక్షల రూపాయలను గుడికి కేటాయించారు. ఈ గుడి నిర్మాణానికి మొత్తం యాబై లక్షల రూపాయలతో గుడి నిర్మాణం జరుగుతుండగా ఎస్సీ, బీసీ వర్గాలకు సంబంధించిన వారు రాకూడదనిరెడ్డి సామాజిక వర్గంకి చెందినవారు మాత్రమే ఈ గుడిలోకి ప్రవేశించి గుడి నిర్మాణ పనులు చేస్తున్నారని, కేవలం తాము తక్కువ జాతి వాళ్ళం కాబట్టే మమ్ములను గుడిలోకి రానివ్వడం లేదని తెలుపుతున్నారు. గుడి నిర్మాణం విషయంలో కమిటీలు వేసుకున్నప్పుడు కూడా మా పేర్లు లేవు అని కేవలం రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన వారి పేర్లను కమిటీ సభ్యులుగా చేసుకొని గుడి నిర్మాణం చేపడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వివాదంలో గ్రామ సర్పంచ్ జూలకంటి పద్మ శ్రీనివాస్‌రెడ్డి కల్పించుకుని ధర్నాను విరమింప చేశారు. చివరకు బుధవారం జరగవలసిన యజ్ఞ కార్యక్రమం నిలిపివేసి వాయిదా వేస్తున్నట్లుగా గ్రామ పెద్దలు తెలిపారు.



పలువురు కుటుంబ సభ్యులను పరామర్శించిన వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డుకు చెందిన దైదప్రసాద్, ఆరో వార్డుకు చెందిన ఎలగందుల శంకరయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బుధవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం వారిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన 18 వ వార్డు చెందిన యనమాల రాము మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ కార్యదర్శి ఒంటెపాక జగన్ మాతృమూర్తి ఎల్లమ్మ, తొమ్మిదో వార్డుకు చెందిన పబ్బతి రాజయ్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

రైతులకు రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్రవ్యాప్తంగా రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని కౌలు రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నం పాపిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ బడ్జెట్‌లో రుణమాఫీకి అరకొర నిధులు కేటాయింపును వ్యతిరేకిస్తూ ఇట్లాంటి రైతు వ్యతిరేక నిర్ణయాలను వెనక్కు తీసుకుని బడ్జెట్‌కు సంబంధించి ఈసమావేశాల్లో ఎన్నికల సమయంలో ఇచ్చిన లక్ష రూపాయలు రుణమాఫీ వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలన్నారు.ప్రకటన విడుదల చేసిన వారిలో రైతులు అన్నెం వెంకటరెడ్డి, నర్సింహారెడ్డి, వీరారెడ్డి, వీరయ్య అంజిరెడ్డి, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరుగులు పెడుతున్న అభివృద్ధి

నవతెలంగాణ-పాలకీడు

హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని బీఆర్ఎస్‌మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ముసివొడ్డు సింగారం గ్రామంలో, సర్పంచ్ బోయబోయిన వెంకట రమణ అధ్యక్షతన రూ.20 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బోయబోయిన బిక్షం, ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, ఉప సర్పంచ్ రావుల కోటయ్య, పిఎసిఎస్ చైర్మన్ యరెడ్ల సత్యనారాయణ రెడ్డి,పార్టీ అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, మండల నాయకులు తీగల వెంకట్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేపల్లి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణ ఆశయాలను సాధిద్దాం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని తమ్మర గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కామ్రేడ్ తమ్మినేని సత్యనారాయణ ఆశయాలను సాధించిన నాడే మనం ఆయనకిచ్చే ఘన నివాళులని సీపీఐ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.బుధవారం తమ్మర గ్రామంలోని సత్యనారాయణ స్మారక స్తూపం వద్ద 18వ వర్ధంతిని భార్య సరోజినమ్మ కుమారుడు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం సత్యనారాయణ, బత్తినేని హనుమంతరావు బొల్లుప్రసాద్ పోతురాజు సత్యనారాయణలతో కలిసి మాట్లాడారు. తమ్మర గ్రామ శాఖలో పార్టీ బలోపేతానికి కృషిచేసి పేద ప్రజల పక్షాన నిలిచి పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. తమ్మర గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కోటి నారాయణ, కమతం పుల్లయ్య, కుటుంబరావు, రామకృష్ణ, రమేష్, శ్రీను, గోవిందరావు, పుల్లయ్య, కర్ణయ్య, కృష్ణయ్య, దిబ్బయ్య, నగేష్, గోవర్ధన్, కాంతారావు, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగంచేసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ మున్సిపల్ మూడో వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్ కోరారు. మున్సిపల్ పరిధిలోని మూడో వార్డులో గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి పాల్గొని కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానికవార్డు కౌన్సిలర్ సామినేని నరేష్ కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంటి పరీక్షల శిబిరం వైద్యాధికారి, 17వ వార్డు కౌన్సిలర్ బతినేని హనుమంతరావు, ఏఎన్ఎంలు, ఆశాలు, గ్రామ పెద్దలు, కోదాటి గురవయ్య ,లక్ష్మీనారాయణ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు చింపిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

మహాశివరాత్రి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తమ నాయకుల ఫ్లెక్సీ లను చింపిన వారిపై చర్యలు తీసుకోవాలని కోదాడ రూరల్ సీఐ నాగ దుర్గాప్రసాద్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. బుధవారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ సరిహద్దులో మహాశివరాత్రి సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన తమ నాయకులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉత్తమ్ పద్మావతి ల ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు చింపేస్తున్నారన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో ఘర్షణలు సృష్టించే విధంగా ప్రవర్తిస్తున్న అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాసాని రామారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, ముత్తవరపు వీరయ్య, చెరుకుపల్లి రాధాకృష్ణ, తదితరులు ఉన్నారు.

బీజేపీ బూత్‌స్థాయి అధ్యక్షుల నియామకం

నవతెలంగాణ-చిట్యాల

ప్రజాసమస్యలపై పోరాడుతూ బీజేపీ బలోపేతానికి స్థాయి అధ్యక్షులు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకులు, శక్తి కేంద్రం ఇన్‌చార్జి పల్లపు బుద్ధుడు అన్నారు. చిట్యాల మండలం ఎలికట్టె గ్రామ 89వ బూత్ కమిటీ అధ్యక్షులుగా చర్లపల్లి లింగస్వామి, 90వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా గుడిపాటి సందీప్ ను నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు.

నవతెలంగాణ



జీపీ కార్మికునికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలం అనాజిపురం గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు బొల్లేపల్లి లక్ష్మయ్య ఇటీవల మృతి చెందాడు. అతని కుటుంబానికి బుధవారం గ్రామ ఉపసర్పంచ్ మైలారం వెంకటేష్ 50 కేజీలు, 7వవార్డు సభ్యుడు మామిడాల శ్రీనివాస్ 50 కేజీల బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పాల సంఘం చైర్మెన్ ఏదునూరి మల్లేశం, మాజీ నీటి సంఘం చైర్మెన్ గునుగుంట్ల శ్రీనివాస్, వార్డుసభ్యులు బాలకృష్ణ, గోగు శ్రీను, పిట్టలవెంకటేష్, గ్రామస్తులు బొల్లెపల్లి మాణిక్యం, శ్రీరాం బాలరాజ్, ఎండి షాబుద్దీన్, నాగయ్య, కారోబార్ స్వామి, బోల్లపల్లి స్వామి, బొల్లెపల్లి శీను, క్రాంతి, చిట్టిబాబు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపక గ్రామానికి చెందిన బాధిని ఉప్పలమ్మ,నగేష్ పంతులు అమ్మ ఇటీవల మరణించడంతో గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రెండు కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యం బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మిట్టపల్లి వీరస్వామి, సొంటెం ప్రవీణ్ ,దుసరి గణేష్, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



'కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

అడ్డగూడూరు: ప్రతి ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలనిఎంపీపీ దర్శనాల అంజయ్య అన్నారు .మండలంలోని చిన్న పడిశాల గ్రామ పంచాయతీ కార్యాలయంలోబుధవారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య, గ్రామ సర్పంచ్, సర్పంచ్లఫోరము అధ్యక్షులు కొప్పుల. సోమిరెడ్డి ,మండల వై ద్యాధికారి ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీటీసీ మొ ర్రి. బాలమ్మ పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి , వార్డు సభ్యులు , వైద్య సిబ్బంది, ఏ ఎన్ ఎం లు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణంలోని పోచంపల్లి బ్యాంకు ఎటిఎంలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహించిన చౌటుప్పల్ పట్టణానికి చెందిన కస్తూరి సంతోష్కుమార్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆకస్మాత్తుగా మరణించాడు. బుధవారం పోచంపల్లి బ్యాంకు పాలకవర్గం, బ్యాంకు సిబ్బంది రూ.50వేల చెక్కును సంతోష్కుమార్ భార్య కస్తూరి మౌనికకు ఛైర్మన్ కర్నాటి బాలసుబ్రహ్మణ్యం, సీఈఓ సీత శ్రీనివాస్, మేనేజర్ రచ్చ శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ అరెస్టు

నవతెలంగాణ -భువనగిరి రూరల్

యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఎస్ఎన్టి రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ బుధవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టగా, ముందస్తుగా భువనగిరి మాజీ ఎంపీపీ, యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోటకూర వెంకటేష్ యాదవ్ అరెస్టు చేశారు. భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

- భారీగా తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు
- గజమాలతో సత్కారం
- రక్తదాన శిబిరాలు ,అన్నదానం



నవతెలంగాణ - భువనగిరి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఆ పార్టీ, వాటి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం భువనగిరి కి బారిఎత్తున తరలివచ్చి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రక్తదాన శిబిరాలు, అనాధశ్రమంలో అన్నదానం, ఆలయాల్లో ప్రత్యేక పూజలు, దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఇందులో భాగంగా భువనగిరి పట్టణంలోని సాయికన్వేషన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకలకు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , కుటుంబ సభ్యులతో కలిసి హాజయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున్న హాజరై గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయించారు. అనంతరం జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున్న హాజరై పుష్పగుచ్చాలను అందజేసి శాలువాతో సత్కరించి వారు ప్రత్యేకంగా చేయించిన కేక్ కట్ చేయించారు. అనంతరం గజమాల వేసి డబ్బు వాయిద్యాలతో కార్యకర్తలు నృత్య ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, నాయకులు కుక్కదువ్వు సోమయ్య, బిసుకుంట్ల సత్యనారాయణ, చల్లగురుగుల రఘుబాబు, ఎంఏ ఏజాజ్, మాదాసు సతీష్, మహ్మద్ నజీర్, పిట్టల బాలరాజు , మహ్మద్ మజహార్, బెండ శ్రీకాంత్, సలావుద్దీన్, రఫియోద్దీన్, తదితరులు ఉన్నారు.

కుంభంకు శుభాకాంక్షలు తెలిపిన కుడుదుల నగేశ్

డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్ భువనగిరిలో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కుంభం నాయకత్వంలో జిల్లాలో మరింత కాంగ్రెస్ పార్టీ బలోపేతం అయిందన్నారు.

జానపద కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది



నవతెలంగాణ- యాదగిరిగుట్ట

అంతరించిపోతున్న జానపద కళారూపాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు ,కళా బిందు అనూహ్య రెడ్డి ,చినుకు కల్చరల్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిఎన్ మూర్తిలో అన్నారు. తెలంగాణ జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం విజయ శంకర స్వామి ఆధ్వర్యంలో గుట్టలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమైక్య జీవన సౌందర్యంతో గ్రామీణ ప్రాంతాల్లో పని పాటతో పుట్టిన జానపద కళారూపాలు,జానపద కళావృత్తిని కళగా మారి జీవనోపాధిగా పెంచుకున్నారన్నారు. తాత ముత్తాతల కాలం నుండి కళేవృత్తిగా జీవనం సాగిస్తున్నారన్నారు. జానపదవృత్తి కళాకారులు జీవనోపాధి కోసం ప్రస్తుతం ఏదురు చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.నరసింహస్వామి పుణ్యక్షేత్రంతో పాటు అన్ని పుణ్యక్షేత్రాల్లో తిరుపతి తరహాలో భజన కార్యక్రమాలకు అవకాశం కల్పిస్తూ కళాక్షేత్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జానపద వృత్తి కళాకారుల నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎం జె వినోద్ కొండూరి భాస్కర్లు ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో సకల కళా సంస్కృతిక మండలి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం సుధాకర్ ,జానపద వృత్తి కళాకారుల సంఘం నాయకులు కేశంకర్, మేడి ముకుంద ,డి రవి , నరసింహారెడ్డి ,సంధ్య ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



- సర్పంచ్ గోదాసు శిరీష పృద్విరాజ్

నవతెలంగాణ- రామన్నపేట

నకిరేకల్ మాజీ శాసనసభ్యులు, ఉద్దీపన ఫౌండేషన్ చైర్మెన్ వేముల వీరేశం ఆధ్వర్యంలో ఈనెల 12న నకిరేకల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళ కార్యక్రమాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ గోదాసు శిరీష పృద్విరాజ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పూసబలకిషన్ కోరారు. మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ లో మెగా జాబు మేళ పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలో ఆదివారం నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాలో 80 కంపెనీలు పాల్గొంటున్నాయని, 8వేల ఉద్యోగాలను భర్తీ చేయనున్నారని వారు తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గ నిరుద్యోగులు వారి విద్యార్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. 18 సంవత్సరాల పైబడిన వారు ఏడవ తరగతి నుంచి పీజీ బీటెక్ వరకు విద్యార్హత ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొని ఈ సతావకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో మాజీ సర్పంచ్ ఆకవరపు మధుబాబు, డిసిఎంఎస్ మాజీ జిల్లా డైరెక్టర్ జెల్లా వెంకటేష్, దుబ్బాక ఎంపీటీసీ మాదూరి జ్యోతి రామచంద్రర్ రావు, బల్గూ నాగయ్య, అక్రం, మాజీ ఎంపీటీసీ సాల్వేరు రోజలింగం, మాజీ ఉపసర్పంచ్ కునూరు కృష్ణ గౌడ్, కక్కిరేణి విజయ్, వార్డు సభ్యులు ఏటెల్లి సునీత శ్రీనివాస్, గోలుసుల ప్రసాద్, పోతరాజు శంకరయ్య, మాజీ పాలసంఘం చైర్మన్ మోటే రమేష్, కోట సుధాకర్, కొమ్ము శఖర్, సుక్క శ్రవణ్, వైద్యం సాయి, బుర్రి రవి, గోదాసు శ్రీనివాస్, రాపోలు ఉపేందర్, పల్లపు రవి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్లకు సన్మానం

నవతెలంగాణ -రాజాపేట



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు వచ్చిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ భరత్ కుమార్ , డాక్టర్ సుప్రియలను ,సిబ్బందిని కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ బొద్దుల నగేష్ కుమార్ బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్మండల అధ్యక్షులు ఉప్పల రమేష్, తిప్పారం కనకయ్య, బిర్రు శీను మరియు రేణికుంట గ్రామస్తులు తంగళ్ళపల్లి భాస్కరాచారి, రంగ నవీన్ ,బల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-రాజాపేట

మండలం రేణిగుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ స్వాతంత్ర్య సమరయోధుడు చింతల పూరి జనార్దన్ రెడ్డి ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబాన్ని సీపీఐ నాయకులు చిగుళ్ల లింగం బుధవారం పరామర్శించారు. జనార్దన్ రెడ్డి తెలంగాణ సాయుధ పోరాటంలో చింతలపూడి రామిరెడ్డి తో పనిచేశారు. గ్రామానికి అనేక సేవలను అందించారని కొనియాడారు. జనార్దన్ రెడ్డి కుమారుడు పిఎసిఎస్ చైర్మెన్ చింతలపూడి భాస్కర్ రెడ్డిని నాయకులు లింగం, ఆదినారాయణ ,చక్రపాణి, కృష్ణ పరామర్శించారు.



మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గుండాల

మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన మచ్చ రాజమ్మ,దాయ రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఆయా కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించి,ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో ఒక్కో కుటుంబానికి రూ.5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకులు అందజేశారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ మలిపెద్ది మాధవి మాధవరెడ్డి,ఉప సర్పంచ్ పాలడుగు మల్లేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు మాటూరి కాశయ్య నాయకులు బొమ్మిరెడ్డి మల్లారెడ్డి,మొగిలిపాక రవి,ఏనుగు సోమయ్య,చలపతి రావు,మల్లారెడ్డి,స్వామి,భిక్షం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువజన విభాగం ఉపాధ్యక్షునిగా గుర్రం సురేష్

నవతెలంగాణ-డిండి



జాతీయ చేనేత ఐక్యవేదిక నల్లగొండ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులుగా డిండి మండల కేంద్రానికి చెందిన గుర్రం సురేష్‌ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తిరందాసు వేణుగోపాల్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జాతీయ చేనేత ఐక్యవేదిక నల్లగొండ జిల్లా యువజన విభాగం కమిటీలోకి నల్లగొండ జిల్లా డిండి పట్టణానికి చెందిన గుర్రం సురేష్ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుర్రం సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను జాతీయ చేనేత ఐక్య వేదిక నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. చేనేత కార్మికుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

బీసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శిగా అనిల్‌గౌడ్

నవతెలంగాణ-పెద్దవూర



బీసీ సంఘం నాగార్జున సాగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని ఉట్లపల్లి గ్రామానికి చెందిన బెజవాడ అనిల్‌గౌడ్‌ను నియమిస్తున్నట్టు బీసీ యువజన సంఘం జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు వెంకట్, నియోజకవర్గ అధ్యక్షులు మోర మధు యాదవ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికై ఉద్యమించాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు కేటాయించిన బడ్జెట్ పూర్తిగా బీసీ వ్యతిరేక బడ్జెట్ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మంజల రామదాసు, విద్యార్థి, యువజన సంఘం నాయకులు మేకల శివ కుమార్ యాదవ్, బాలగోని అరవింద్ గౌడ్, కే.విజయ్, పండు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే నక్కలగండి ప్రాజెక్టు పూర్తి

మాజీ శాసనసభ్యులు బాలునాయక్

నవతెలంగాణ-చందంపేట



కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే నక్కలగండి ప్రాజెక్టు పూర్తవుతుందని మాజీ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. చందంపేట మండలంలోని తెల్దేవరపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారి దేవాలయంలో నేనావత్ బాలునాయక్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రారంభించారు. పిసిసి మెంబర్ పిఏసిఎస్ చిత్రియాల సొసైటీ చైర్మన్ జాలే నరసింహారెడ్డి గిరిజన ఆదివాసి కోఆర్డినేటర్ కిషన్ నాయక్, పీసీసీ మెంబర్ కేతావత్ బిల్యానాయక్, డాక్టర్ రవినాయక్ నాయకులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తేనే నిరుపేదలు అభివృద్ధి చెందుతారని తెలిపారు. తెల్దేవరపల్లి. పాత తెల్దేవరపల్లి. నక్కల గండి వివిధ గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు గ్రామాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి చందు నాయక్., హరి కృష్ణ, పాపా నాయక్, లక్పతి, శంకర్, సాదిక్, గిరి జైపాల్, బాద్యా, సుభాష్‌నాయక్, పాండు,హేమ్లా గ్యామి, రెడ్యా, జగన్నాథ్, తదితరులు పాల్గొన్నారు.


జాతరను సందర్శించిన వైఎస్ఆర్‌టీపీ ఇన్‌చార్జి స్వామినాయక్

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండలంలోని నాయకుని తాండలో వెలసిన ముత్యాలమ్మ జాతరను వైఎస్ఆర్‌టీపీనాగార్జున సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రమావత్ స్వామినాయక్ బుధవారం సందర్శించారు. గ్రామ ప్రజలు, అభిమానులు కోలాటం కళాకారులు స్వాగతం పలికారు. అనంతరం వేదికపై కోలాట కళాకారులతో కోలాటం వేసి గ్రామ ప్రజలకు ముత్యాలమ్మ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ముత్యాలమ్మ ఆలయం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెరావత్ కొండ, దేవస్థాన కమిటీసభ్యులు మెరావత్ మునినాయక్, మెరావత్ బిచ్యాలు, నాయకులు హనుము, రంగ, శంకర్ విజయ్ శ్రీకాత్, ముని, సర్దార్ ఉన్నారు.

బుద్ధవనం సందర్శించిన అటవీశాఖ రీజినల్ డైరెక్టర్ త్రినాథరావు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్‌లోని బుద్ధ వనంను అటవీశాఖ రీజినల్ డైరెక్టర్ త్రినాథ్‌రావు సందర్శించారు. అమ్రాబాద్ అటవీ పరిధిలో శాఖపరమైన అటవీ పరిశీలనకు ఆయన కేంద్ర అటవీశాఖ నుండి రావడం జరిగింది. బుధవారం సాగర్ అటవీ డివిజన్ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాల పరిశీలనలో భాగంగా బుద్ధవనం సందర్శించి బుద్ధవనములోని బుద్ధ చరితవనం, ధ్యానవనం, స్థూప వనం, మహా స్థూపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధవనం అద్భుతమైన నిర్మాణం అని అందులో మహా స్థూపం మహా అద్భుతం అన్నారు. బుద్ధవనం సందర్శన తనను ఎంతగానో ఆకట్టుకుందన్నారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం విశేషాలను వివరించారు. వీరితోపాటు జిల్లా అటవీశాఖ అధికారి రాంబాబు ,ఎఫ్ డి ఓ సర్వేశ్వర్ రావు,స్థానిక అటవీశాఖ అధికారులు రమేష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

నవతెలంగాణ-మర్రిగూడ



ప్రవాస భారతీయులైన తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మర్రిగూడ మండలం నామాపురం ఉన్నత పాఠశాలలో కొట్టాల, అంతంపేట గ్రామాలకు చెందిన విద్యార్థులకు దాదాపు లక్ష ఇరవై వేల రూపాయలు కలిగిన 10 సైకిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ డైరెక్టర్ లక్ష్మీదేవినేని, చైర్మెన్ డాక్టర్ రమేష్ సాగర్ మాట్లాడుతూ నామాపురం ఉన్నత పాఠశాలలో చదువుతున్న అంతంపేట, కొట్టాల గ్రామాలకు చెందిన విద్యార్థులు బస్సు సౌకర్యం లేకపోవడంతో కాలినడకన రావడానికి ఇబ్బందులు పడుతున్నారని సహస్ర వేదిక్ సేవా సమితి అధ్యక్షులు కల్లెట్ల అరుణ్ సాగర్ సహకారంతో ఈ పాఠశాలను ఎంచుకొని సైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా టెన్ బై టెన్ మెరిట్ సాధించిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందిస్తామని, మునుముందు ఉన్నత చదువులు చదువుటం కోసం అన్ని విధాలుగా తమ ఫౌండేషన్ తోడుగా ఉంటుందని విద్యార్థులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం, మాజీ సర్పంచ్ సంపత్ వసంత లక్ష్మి, ఇందుర్తి సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్వాల్ రెడ్డి, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట రాష్ట్ర సమితి కన్వీనర్ కంచుకట్ల సుభాష్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

నవతెలంగాణ-చింతపల్లి



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు గొప్ప వరం అని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం కురుమేడు గ్రామానికి చెందిన కుర్మేటి చింటు అనారోగ్యంతో ప్రయివేట్ హాస్పిటల్‌లో చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధుల నుండి వచ్చిన 60వేల రూపాలయల చెక్కును దేవరకొండ శాసనసభ్యులు ఆయన క్యాంప్ ఆఫీస్‌లో అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కుర్మేడ్ ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్, బొడ్డుపల్లి కృష్ణ, కుర్మేటి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

స్నాక్స్ పంపిణీ

నవతెలంగాణ-నాగార్జునసాగర్

హిల్ కాలనీలోని హైస్కూల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు గురు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం స్నాక్స్ పంపిణీ చేశారు. గురు వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఉదయ్ శ్రీ మాట్లాడుతూ...చదువు కుంటున్న పేద విద్యార్థులకు ప్రతి రోజు వారం రోజుల పాటు స్నాక్స్ పంపిణీ చేస్తామని తెలిపారు. సొసైటీ ద్వారా విద్యార్థులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిమెంట్ బెంచీలు పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలోని సదరం క్యాంప్ కార్యాలయంలో బుధవారం ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచిలను నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి పాల్గొని ఆస్పత్రి సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పబ్బు సాయిశ్రీ సందీప్‌గౌడ్, గోగుల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు క్రీడాసామగ్రి అందజేత

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం లైన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఆదర్శ వారు పదివేల వేల రూపాయల క్రీడా సామాగ్రిని అందజేశారు. అనంతరం క్లబ్ సభ్యులు మొక్కలు నాటారు. పదవ తరగతి విద్యార్థులకు రూ.15వేల విలువగల సాయంత్రం స్నాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు, సర్పంచ్ రత్నం పుష్ప, క్లబ్ అధ్యక్షులు పోలిశెట్టి యాదయ్య, నర్సాజి, పెండ్యాల రమేష్, ప్రభాకర్‌రావు, వెంకట్రావు విద్యార్థులు పాల్గొన్నారు.


'కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ'

నవతెలంగాణ-చింతపల్లి

భారతదేశ కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని చింతపల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్ అన్నారు. బుధవారం తెల్దేవరపల్లి మహాలక్ష్మి దేవాలయంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బాలు నాయక్, బిల్యానాయక్, జగన్ లాల్‌నాయక్, కిషన్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి హాత్ సే హాత్ జోడో యాత్రను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్, సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, సింగిల్ విండో చైర్మన్ ఎల్ వెంకటయ్య, అంగిరేకుల గోవర్ధన్ ,మాజీ ఎంపీపీ రవినాయక్, మాజీ జెడ్పిటిసి హరినాయక్, గుండ్లపల్లి నర్సిరెడ్డి దాసరి శ్రీనివాస్ , కాసారపు శ్రీను, గోవిందు, గిరి, కైతి జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో బాలుడు మృతి

నవతెలంగాణ-వేములపల్లి



అనుమానాస్పద స్థితిలో బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శెట్టిపాలెం క్రాస్‌రోడ్ వద్ద మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన రాచమల్ల శివ(16) బస్ స్టాప్ వద్ద బెంచ్‌పై అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. స్థానికులు గమనించి మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శివ ఉట్లపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. మంగళవారం నుండి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో ఆచూకీ కోసం వెతికినట్లు సమాచారం. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

స్టడీ మెటీరియల్ ఆవిష్కరించిన ఆర్టీసీ ఎండి సజ్జనార్

నవతెలంగాణ-మర్రిగూడ



పీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు సంబంధించిన స్టడీ మెటీరియల్స్‌ను ఆర్టీసీ ఎండి సజ్జనార్ బుధవారం హైదరాబాదులోని బస్సు భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్ఆర్ ఫౌండేషన్ విద్యార్థులకు ప్రోత్సాహంగా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలానికి చెందిన ఫౌండర్ పాండురంగారావు విద్యాభివృద్ధికి ఇలాంటి తోడ్పాటు అందించటం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా ఆయన పీఆర్ఆర్ ఫౌండేషన్ అందిస్తున్న స్టడీ మెటీరియల్స్ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఆర్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గండికోట రాజేష్, జనరల్ సెక్రెటరీ సోమజ్యోతి, ప్రవళిక, ప్రణీత, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

జాతరలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



పెద్దవూర మండలం పర్వేదుల గ్రామ శివారులో పొట్టి తండా గ్రామపంచాయతీ తంగెళ్ల తండాలో వెలసిన సుంకిశాల ముత్యాలమ్మ జాతరకు బుధవారం ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి విచ్చేసి అమ్మవారి పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల, మతాల అతీతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్ రెడ్డి, తిరుమలగిరి సాగర్ ఎంపీపీ ఆంగోత్ భగవాన్ నాయక్, సీనియర్ నాయకులు మేరెడ్డి జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, తిరుమలగిరి సాగర్ వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, పెద్దవూర సర్పంచి పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయాదవ్, నిడమనూరు రైతుబంధు సమితి అధ్యక్షులు అంకతి వెంకటరమణ, ఆలయ పూజారి బాణావత్ హము (బావోజి) జిల్లా నాయకులు రమావత్ రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నిమ్మల రాములు 28వ వర్ధంతి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

చలకుర్తి మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు నిమ్మల రాములు 28వ వర్ధంతిని నాగార్జునసాగర్‌లో బుధవారం నిర్వహించారు. నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని విజయ విహార్ ఆవరణలోని నిమ్మల రాములు విగ్రహం వద్ద కుమారుడు నిమ్మల నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నిమ్మల రాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, వాసుదేవుల సత్యనారాయణ రెడ్డి, మున్సిపాలిటీ కార్యదర్శి భూషరాజుల కృష్ణయ్య, ఊర శ్రీనివాస్, రాకేష్, నిమ్మల రాములు కుటుంబ సభ్యులు ముత్తిలింగం, రామ్మూర్తి, మహేష్ ,నరహరి ,భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

పొలాలను సందర్శించిన వ్యవసాయ అధికారులు

నవతెలంగాణ-చిట్యాల

నకిరేకల్ డివిజనల్ స్థాయి అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు, వెలిమినేడు వ్యవసాయ విస్తరణ అధికారి కృష్ణకుమారి బృందం చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పరిధిలో వరి పొలాలను బుధవారం సందర్శించారు. వరి పంటకు వచ్చే వివిధ రకాల తెగుళ్లకు తీసుకోవాలసిన జాగ్రత్తల గురించి వారు రైతులకు వివరించారు.

పార్టీ తెలంగాణలో బలపడుతుంది

నవతెలంగాణ-చండూర్

రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ బలపడుతుందని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోమటి వీరేశం ధీమా వ్యక్తం చేశారు. బుధవారం చండూరు మున్సిపల్ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుంచి 25 లో తేదీ వరకు శక్తి కేంద్రాల పరిధిలో కార్నర్ మీటింగ్స్, బూత్ కమిటీల ప్రక్షాళన నిర్వహించి, రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ పట్టణ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మున్సిపల్ ఇంచార్జి దర్శనం వేణు కుమార్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షంగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ గుంటి వెంకటేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల వెంకన్న, కొత్తపాటి సతీష్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు తడకమళ్ళ శ్రీధర్, పందుల సత్యంగౌడ్, పేర్ల గణేష్, యువమోర్చ మున్సిపల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమ శంకర్, మాదగోని స్వామి గౌడ్, పార్టీ ఉపాధ్యక్షులు భూతరాజు స్వామి, పులకరం నాగరాజు, తిరందాసు సుధాశ్రీను, కోశాధికారి కొత్త అంజిబాబు, పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభల కరపత్రం విడుదల

నవతెలంగాణ-చండూర్



హైదరాబాదులో ఈనెల 11 న జరిగే అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం తెలంగాణ రాష్ట్ర మూడో మహాసభల కరపత్రాన్ని బుధవారం మున్సిపల్ పట్టణ కేంద్రంలో చండూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు చామలపల్లి సర్పంచ్ ముడిగ ఎర్రన్న యాదవ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం పనిచేస్తున్న అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వెంకటరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో మత సామరస్యాన్ని పెంపొందించడానికి, అనువాద విధానాలకు, అసహనానికి వ్యతిరేకంగా సంగం కృషి చేస్తుందని, అందుకు ప్రతి ఒక్కరు శాంతి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాంతి సంఘీభావ సంఘం జిల్లా నాయకులు కర్నాటి వెంకటేశం, ఇడికూడ సర్పంచ్ నల్ల లింగయ్య యాదవ్, మాజీ సర్పంచ్ దామెర యాదయ్య, దివాకర్ రెడ్డి,లింగారెడ్డి, కోటి, శంకర్ పాల్గొన్నారు.

యాదవ సంఘం అధ్యక్షుడు యాదన్న హౌస్ అరెస్ట్

నవతెలంగాణ-నల్లగొండ



యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములుయాదవ్ పిలుపు మేరకు తెలంగాణలో 20శాతం ఉన్న యాదవులకు యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి బడ్జెట్‌లో 5,000 కోట్లు కేటాయించలానే డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలువు సందర్భంగా యాదవ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మేకల యాదన్న యాదవ్‌ని బుధవారం జిల్లా కేంద్రంలో టూ టౌన్ ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి హౌస్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. యాదవులను అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేయడంతో యాదవ నేతలు పోలీస్ స్టేషన్ ముందు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. అరెస్టు అయిన వారిలో యాదవ సంఘం నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు అలివేణు యాదవ్, యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు వల్లపు మల్లేష్ యాదవ్, కనగల్లు మండల యాదవ సంఘం అధ్యక్షులు జెట్టి శ్యామ్‌యాదవ్, యువజన సంఘం జిల్లాఅధ్యక్షులు కన్నెబోయిన సైదులు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లబెట్టి పురుషోత్తం యాదవ్, యాదవ్, యాదవ యువజన సంఘం నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షులు సుంకరబోయిన సత్యనారాయణ యాదవ్ తిప్పర్తి మండల అధ్యక్షులు జక్కలి శంకర్ యాదవ్, ఉన్నారు.



బడ్జెట్‌లో వికలాంగులకు మొండి చేయి

నవతెలంగాణ-చింతపల్లి

రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో వికలాంగుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం మొండిచేయి చూపిందని వికలాంగుల జిల్లా అధ్యక్షుడు జెల్లా నరసింహగౌడ్ అన్నారు. బుధవారం ఆయన చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరంకు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమం కోసం నిధుల కేటాయింపులో తీవ్ర నిర్లక్షం చేసిందన్నారు. 2,90,396 వార్షిక బడ్జెట్లో రెవెన్యూ వ్యయం 2,11,685 కోట్లు ప్రతిపాదించింది.రెవెన్యూ వ్యయంలో 2016 ఆర్‌పీడీ చట్టం ప్రకారం 5 శాతం నిధులు ఉంటే 10,584.25 కోట్లు కేటాయించాలి. గత సంవత్సరం 89 కోట్లు మాత్రమే కేటాయించింది. కానీ ఈ బడ్జెట్లో 20 లక్షల మంది ఉన్న వికలాంగుల సంక్షేమం కోసం ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నించారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్ రూ.10,000 లకు పెంచేందుకు అవసరమైన నిధులు బడ్జెట్లో కేటాయిపులు పెంచాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి డిమాండ్ చేసింది.
ఈ కార్యక్రమంలో వికలాంగుల నాయకులు పులికంటి యాదగిరి, కురుమేటి వెంకటరమణ, కురుమేటి డాన్ శీను, రమేష్ తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని తాటికల్ రోడ్డులో నివాసం ఉంటున్న యనమల రాము రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బుధవారం టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రూ 10వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం పట్టణానికి చెందిన కోట మార్కండేయ ప్రమాదవశాత్తు కాలు విరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, చనగాని రాజశేఖర్, ఒంటెపాక యూసుఫ్, చింతల శ్రీనివాస్ యాదవ్ , చెనగోని రాజశేఖర్ గౌడ్, ఎండీ. యూసుఫ్, చెరుపల్లి సైదులు, పశుపతి , రఘుపతి , బొబ్బలి సైదులు, కొలను మల్లయ్య, సాంబయ్య, సుందర్, సాయి, పందిరి సతీష్ ఉన్నారు.

ర్యాలీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-నల్లగొండ రూరల్



నల్లగొండ తిరుమలనగర్ నందు పరిరక్షణ సమితి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం సమితి ఆధ్వర్యంలో ఈనెల 10న నిర్వహించే అవగాహన ర్యాలీని జయప్రదం చేయాలని సమాచార హక్కు రాష్ట్ర సమితి జాతీయ చైర్మెన్ డాక్టర్ కేశవులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానికంగా నిర్వమించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదవ తేదీన ఉదయం 8.30 గంటలకు ప్రజారాలి తిరుమల నగర్ నుండి బండమీదిగూడెం వరకు కోలాటం కళాకారులచే ఆరంభించి ప్రముఖ అధికారులు ముఖ్యంగా తిరుమల నగర్‌లో ప్రారంభిస్తారాని పేర్కొన్నారు. జాతీయ అపెక్స్ కమిటీ కన్వీనర్ వైద్యం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లోక్పాల్ బలోపేతం చేయడం ద్వారా బలపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ బండమీది అంజయ్య, జిల్లా కన్వీనర్ కత్తి భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర కో కన్వీనర్ చేపూరి సతీష్ కుమార్, మహిళా విభాగం నాయకురాలు జినుగు జ్యోతిరెడ్డి, జిల్లా మహిళా కన్వీనర్ చింతపల్లి సదాలక్ష్మి, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ బచ్చగొని దేవేందర్, మహిళా విభాగం కోఆర్డినేటర్ దుబ్బ కొండమ్మ, జ్యోతి, జీనుగు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్లలో కోతను వ్యతిరేకించాలి

నవతెలంగాణ-నల్లగొండ

ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌కు 1శాతం వేతనాల్లో, పెన్షన్లలో కోతను వ్యతిరేకించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నూకల జగదీష్ చంద్ర, పందిరి శ్యాంసుందర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంప్లాయిస్, పెన్షనర్లు, జర్నలిస్టులకు ఉద్దేశించిన ఈహెచ్ఎస్ స్కీంకు వేతనాల్లో ఒక శాతం కోత విధించే ప్రతిపాదనను ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నలగొండ జిల్లా కమిటీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. పీఆర్సీలో నాన్ గెజిటెడ్ 90 రూపాయలు, గెజిటెడ్ 120 రూపాయలు స్కీంకు చెల్లించాలని సిఫారసు చేసినప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచితంగానే స్కీం అమలు జరిపారని పేర్కొన్నారు. కొన్ని ఉద్యోగ సంఘాలు దీన్ని సమర్థించడం సరికాదని తెలిపారు. దీనిని వ్యతిరేకించే ఉద్యోగ, పెన్షనర్ల ,జర్నలిస్టులను కలుపుకొని ఉద్యమిస్తామని తెలిపారు.

దళిత బాంధవుడు కేసీఆర్

నవతెలంగాణ-మర్రిగూడ

దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బాంధవుడని దళిత బంధు జిల్లా డైరెక్టర్ లపంగి నరసింహ బుధవారం ఒక ప్రకటనలో అభివర్ణించారు. దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టినటువంటి దళిత బంధు పథకాన్ని దూర దృష్టితో ఆలోచన చేసి తెలంగాణలో ప్రవేశపెట్టి దళితుల జీవితాలలో వెలుగులు నింపుతున్నారని తెలిపారు. 2023-24 రాష్ట్ర బడ్జెట్లో 17,700 కోట్లు దళిత బందు పథకానికి నిధులు కేటాయించినందుకుగాను ముఖ్యమంత్రి కేసిఆర్‌కు దళితుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

యువత భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు

- టూ టౌన్ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



ఉజ్వలమైన భవిష్యత్తు కలిగిన యువకులు గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలుగా మారవద్దని నల్లగొండ టూ టౌన్ సిఐ చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. బుధవారం నల్లగొండ టూ టౌన్ ఎస్.ఐ. రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో టూ టౌన్ పరిధిలో గంజాయి సేవిస్తూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన యువకులు, మైనర్ విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి సేవించడం వల్ల భవిష్యత్తుతో పాటు ఆరోగ్యం చెడిపోతుందని అన్నారు. ఎన్నో ఆశయాలతో చదివిస్తున్న తల్లితండ్రుల ఆశలను గంజాయికి బానిసలుగా మారి నిర్వీర్యం చేయవద్దని హితవు చెప్పారు. విద్యార్థులు, యువకుల తల్లిదండ్రులు సైతం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ తమ పిల్లల కదలికలు, స్నేహాల పట్ల అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షించాలని చెప్పారు. పిల్లలు ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరే వరకు వారు ఎక్కడికి వెళ్తున్నారని చూడాలన్నారు. మంచి సమాజ నిర్మాణం కోసం తాము చేస్తున్న కృషికి యువత, వారి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. నల్లగొండ పట్టణాన్ని గంజాయి రహిత పట్టణంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు చేపడుతుందని, ప్రజలంతా తమతో సహకరించాలని కోరారు. గంజాయి అక్రమ రవాణా, సేవించడం ఎవరు చేసినా శిక్షార్హులని, అలాంటి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. గంజాయి విషయంలో నిరంతర నిఘాతో పాటు తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. యువత చెడుదోవ పట్టకుండా, చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా చూడాల్సిన బాధ్యత వారి తల్లిదండ్రుల పైన ఉన్నదన్నారు. టూ టౌన్ పరిదిలో గంజాయి తో పాటు మైనర్ల డ్రైవింగ్, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, లైసెన్స్ లేకుండ వాహనాలు నడిపే విషయాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లా ఎస్పీ శ్రీమతి అపూర్వరావు ఆదేశాల మేరకు గంజాయి సేవిస్తూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన ఏడుగురు యువకులు, మైనర్లను బైండోవర్ చేసినట్లు టూ టౌన్ ఎస్.ఐ. ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.



కొండమల్లేపల్లిలో బొడ్రాయి ప్రతిష్ఠాపన

నవ తెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలో మే నెలలో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కొండమల్లేపల్లి సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ ఆలయ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డిలు అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం నందు గ్రామ ప్రజాప్రతినిధులు, పెద్దలు, అర్చకుల సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మే 15 నుండి 17 వ తేదీల్లో పులివెందులకు చెందినటువంటి దేశ గురువైనటువంటి రామాంజనేయ గురుస్వామి ఆధ్వర్యంలో గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు వారు నిర్ణయించడం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, ఉపసర్పంచ్ గంధం సురేష్, మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, ఉట్కూరి వేమన్ రెడ్డి, బాల్రాజ్ గౌడ్, వి కాశయ్య , బొడ్డుపల్లి శంకర్, బూడిద వెంకటేశ్ యాదవ్ ,నూతన గంటి ఈశ్వర్, ప్రవన్ కుమార్, సుధాకర్, దుర్గయ్య, తోటపల్లి శ్రీను,వివిధ వార్డు సభ్యులు గ్రామస్తులు, పురోహితులు, పాల్గొన్నారు.

నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రయాణిస్తే కఠిన చర్యలు

ఎస్సై నరసింహులు

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్

నంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రయాణిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ రూరల్ ఎస్సై డి.నరసింహులు అన్నారు. బుధవారం సాయంత్రం సాగర్ రోడ్డు వెంకటాద్రి పాలెం గ్రామం వద్ద వాహనాల తనిఖీలు చేపట్టగా నెంబర్ ప్లేట్లు లేని, రిజిస్ట్రేషన్ చేయించుకోని 20 ద్విచక్ర వాహనను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేని వాహనాల్లో ప్రయాణించడం చట్ట విరుద్ధమని, ప్రతి ఒక్కరు వారి వాహనాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఆయన వెంట రూరల్ ఏఎస్ఐ ఉమాపతి, పోలీస్ సిబ్బంది ఉన్నారు

బడ్జెట్‌లో విద్య, సంక్షేమ రంగాలకు పెద్దపీట

నవతెలంగాణ-మర్రిగూడ

2023-24 రాష్ట్ర బడ్జెట్లో విద్యాసంక్షేమా రంగాలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తు దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పాఠశాలలను, కళాశాలలను ఏర్పాటు చేసి పేద, అణగారిన వర్గాల కు ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. బడ్జెట్‌లో విద్యారంగానికి రూ. 19.023 కోట్లు, బీసీ సంక్షేమ శాఖకు రూ.6.220 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు.

పోటీ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

స్థానిక గ్రంథాలయంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే గ్రూప్స్ పోటీ పరీక్షలపై విద్యార్థులకు సమాచార హక్కు చట్టం సాధన స్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు చిలుముల కొండలు ఆధ్వర్యంలో బుధవారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా షార్ట్ కట్స్ రచయిత ముత్తినేని వీరయ్య, ఎకానమీ ఎక్స్పర్ట్ మధులచే విద్యార్థులకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవులపల్లి కార్తీక్ రాజు, డివిజన్ ఉపాధ్యక్షులు మచ్చ సుధాకర్, నాగరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు పటిష్టమైన బందోబస్తు

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని పీకే మల్లేపల్లి గ్రామంలో హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్54 వ ఉత్సవాలకు మూడు రోజులపాటు జరిగే దర్గా ఉత్సవాలకు ఎంతోమంది ప్రముఖులు వస్తారని అట్టి భద్రత కల్పించాలని స్థానిక ఎస్సైని మర్యాదపూర్వకంగా కోరారు. జనాబ్ చాంద్ పాషా ఆధ్వర్యంలో ఉర్సు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగును, కావున బందోబస్తులో భాగంగా ఏర్పాట్ల ను చింతపల్లి ఎస్సై రమేష్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటి చైర్మన్ కెవి రమేష్ రాజ్, ఆర్గనైజర్ మొహ్మద్ సయ్యద్ పాషా ,సబ్ ట్రెజరారు యూసుఫ్ పాషా ,కమిటీ సభ్యులు తదితరులు.